# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 11, మే 2026 | 16 పేజీలు


## విద్యతో పాటు వినయం ముఖ్యం



2లో

## కొత్త లేబర్ కోడ్స్‌తో సింగరేణిలో

# కలకలం



**కార్మిక హక్కులపై కేంద్రం కొత్త చట్టాలు**

**యూనియన్ల భవిష్యత్తుపై పెరుగుతున్న ఆందోళనలు**

గోదావరిఖని,ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా కార్మిక రంగంలో పెద్ద మార్పులకు దారితీసే నాలుగు కొత్త లేబర్ కోడ్స్ అమలుకు కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. వేతన కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తిపరమైన భద్రత మరియు ఆరోగ్య కోడ్‌ల రూపంలో రూపొందించిన ఈ కొత్త చట్టాలు అమలులోకి వస్తే, సింగరేణి వంటి భారీ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల జీవితాలపై ప్రత్యక్ష ప్రభావం పడనుంది. ముఖ్యంగా కార్మిక సంఘాల పాత్ర, సమ్మెల హక్కు, పని గంటలు, వేతన నిర్మాణం వంటి అంశాల్లో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉండటంతో ఇప్పటికే కార్మిక వర్గాల్లో చర్చ మొదలైంది.

2లో

## ప్రేమ వ్యవహారం

# విషాదం..

**మంథనిలో యువకుడి దారుణ హత్య కలకలం**

మంథని రూరల్ ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలో దళిత యువకుడి దారుణ హత్య స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రేమ వ్యవహారమే ఈ హత్యకు కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనకు సంబం ధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం జల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జూల వంశీ (25) హత్యకు గురయ్యాడు. మంథని మండలం గాడుదల గండి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఆదివారం ఉదయం కుళ్లిన స్థితిలో అతని మృతదేహం లభ్యమైంది.





## సిరిసిల్లలో మూలకుపడ్డ

# సంగీతపు జల్లులు..

**బతుకమ్మ ఘాట్ వద్ద వెలవెలబోతున్న మ్యూజిక్ ఫౌంటెన్!**

**సంగీతపు జలపాతానికి పూర్వ వైభవం తెస్తారా...?**

2లో

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ఒకప్పుడు రంగురంగుల విద్యుత్ దీపాలు, సంగీతపు హోయలతో సందర్శకులను మంత్రముగ్ధులను చేసిన సిరిసిల్ల బతుకమ్మ ఘాట్ లోని మ్యూజిక్ ఫౌంటెన్ నేడు అధికారుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. వేసవి సెలవుల్లో వినోదం కోసం పార్కులకు వచ్చే పట్టణ ప్రజలకు, చిన్నారులకు నిరాశే ఎదురవుతోంది. లక్షల రూపాయల ప్రజా ధనంతో ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్టు నేడు నిర్వహణ లేక మూలకు పడటంపై స్థానికులు మండిపడుతున్నారు.






# ప్రాణం తీసిన ప్రైవేట్ స్కూల్ ఒత్తిడులు..?

ఆర్ఎఫ్‌సీఎల్ శ్రీ చైతన్యలో టీచర్ మృతి ఘటనపై కలకలం

బయోమెట్రిక్ భయం.. అడ్మిషన్ టార్గెట్లు..

బెదిరింపులతో నరకయాతన!

బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం డిమాండ్

కలెక్టర్ జోక్యంతో యాజమాన్యానికి నోటీసులు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఆర్ఎఫ్‌సీఎల్ పరిధిలో నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాలలో చోటుచేసుకున్న మహిళా టీచర్ మృతి ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రమాదం వెనుక పాఠశాల యాజమాన్యం అమానుష విధానాలు, అధిక పని ఒత్తిడులు, మానసిక వేధింపులే కారణమని ఏఐటీయూసీ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ నాయకుడు ఎం.ఏ. గౌస్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ ఆరోపించారు.ఆదివారం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో వారు పాఠశాల యాజమాన్యంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ..ఉద్యోగం చేయాలంటే యంత్రాల్లా పనిచేయాలి.. మాట్లాడితే ఉద్యోగం పోతుంది" అన్న భయంతో టీచర్లు రోజూ మానసిక యాతన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు.విద్యార్థుల కంటే 20 నిమిషాల ముందే బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేయడం, ఆలస్యమైతే జీతాల్లో కోతలు విధించడం, కొత్త అడ్మిషన్ల కోసం లక్ష్యాలు పెట్టి మహిళా టీచర్లను మండుటెండల్లో కూడా తిప్పించడం వంటి చర్యలు సిబ్బందిని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయని ఆరోపించారు.ఇటీవల మృతి చెందిన మహిళా టీచర్ కూడా ఇదే ఒత్తిడుల మధ్య హడావుడిగా స్కూల్‌కు వెళ్తూ ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిందని పేర్కొన్నారు. "ఇది సాధారణ రోడ్డు ప్రమాదం కాదు.. యాజమాన్య నిరక్ష్యం, ఒత్తిడి విధానాల ఫలితంగా జరిగిన మానవ విషాదం" అని తీవ్రంగా విమర్శించారు.పాఠశాలకు వెళ్లే మార్గం అత్యంత ప్రమాదకరంగా ఉన్నప్పటికీ యాజమాన్యం పట్టించుకోవడం లేదని నాయకులు ఆరోపించారు. రెండు వైపులా రైల్వే లైన్లు ఉండటం, గేట్లు మూసివేస్తే భారీ ట్రాఫిక్ ఏర్పడటం, సరైన రహదారి లేకపోవడం వల్ల సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ టీచర్ల కోసం బస్సు సౌకర్యం కల్పించకుండా నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.హైదరాబాద్ స్థాయి ఫీజులు వసూలు చేస్తున్నా, టీచర్లకు మాత్రం కనీస స్థాయి జీతాలే చెల్లిస్తున్నారని ఆరోపించారు. "ప్రశ్నిస్తే వెళ్లిపోండి అంటున్నారు.. హక్కులు అడిగితే ఉద్యోగాలు తీసేస్తామంటున్నారు" అంటూ యాజమాన్యం వ్యవహరిస్తోందని విమర్శించారు.ఈ ఘటనపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందన వచ్చిందని, సంబంధిత విద్యాశాఖ అధికారుల ద్వారా యాజమాన్యానికి నోటీసులు జారీ చేసినట్లు నాయకులు తెలిపారు. డీఈఓ, ఎంఈఓ స్థాయిలో పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మృతి చెందిన టీచర్ కుటుంబానికి కనీసం రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా టీచర్లందరికీ వెంటనే రవాణా సౌకర్యం కల్పించి, బయోమెట్రిక్ ఒత్తిడులు, అడ్మిషన్ టార్గెట్లు, మానసిక వేధింపులు పూర్తిగా నిలిపివేయాలని కోరారు.ఇప్పటికైనా యాజమాన్యం తన నిరంకుశ వైఖరిని మార్చుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించిన నాయకులు,"విద్యాసంస్థలు జ్ఞానం పంచే ఆలయాలుగా ఉండాలి గానీ.. ఉద్యోగుల ప్రాణాలు తీసే ఒత్తిడి కేంద్రాలుగా మారకూడదు" అని స్పష్టం చేశారు.

## మోదీ సభకు రామగుండం నుంచి భారీ తరలింపు

*-ప్రత్యేక రైళ్లలో ఉత్సాహంగా బయలుదేరిన బీజేపీ శ్రేణులు*

గోదావరిఖని ,ప్రభాతవార్త:

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ రోజు నిర్వహించనున్న ప్రధానమంత్రి మోడీ బహిరంగ సభకు రామగుండం నియోజకవర్గం నుంచి బీజేపీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. రామగుండం రైల్వే స్టేషన్ వద్ద ఉదయం నుంచే కాషాయ సందడి నెలకొంది. ప్రత్యేక రైళ్లలో కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పెద్ద సంఖ్యలో సభకు బయలుదేరారు.మోదీ... మోదీ... నినాదాలతో స్టేషన్ పరిసరాలు మార్మోగగా, యువతలో ప్రత్యేక ఉత్సాహం కనిపించింది. పార్టీ జెండాలు, నినాదాలతో కోలాహల వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సోమారపు లావణ్య అరుణ్



కుమార్, బాల్మూరి వనిత, కోమల మహేష్, కాసిపేట శివాజీ, మహావాది రామన్న, నరహరి, నవీన్, సంజీవ్, అడ్లూరి రాజేష్, రాజు, చుక్కల ఎములు, కొమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు ట్రై సైకిల్స్ పంపిణీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, ఆపి, రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో దివ్యాంగ విద్యార్థులకు ట్రై సైకిల్స్ ను అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, డి ఎస్పీ పురుషోత్తం రెడ్డి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, ఆపి ప్రివెంటివ్ హెల్త్ క్లినిక్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో దివ్యాంగ విద్యార్థులకు ట్రై సైకిల్స్ ను అందజేసే కార్యక్రమం జరిగింది.ఆదివారం జిల్లా కేంద్రంలోని పావని కంటి హాస్పిటల్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ జగిత్యాల పూర్వ అధ్యక్షుడు, శాసన సభ్యుడు డా. సంజయ్ కుమార్, జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి పాల్గొని, దివ్యాంగ విద్యార్థులకు ట్రై సైకిల్స్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ కరుణాకర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ కార్యదర్శి మంచాల కృష్ణ, కార్య నిర్వాహక కమిటీ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్ ఈ కార్యక్రమం నిర్వహించగా, టౌన్ సీఐ కరుణాకర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ కార్యదర్శి మంచాల కృష్ణ, కార్య నిర్వాహక కమిటీ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు, సభ్యులు కొత్త ప్రతాప్, టీవీ సూర్యం, డా. వెంకటేశ్వర్, డా.విజయ్, డా.శేఖర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్కమిటీ ఛైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, కౌన్సిలర్ లు సుంకేటి మమత, దుమాల రాజ్ కుమార్, కోరే గంగమల్లు, నాయకులు బాల ముకుందం, ఖజిం అలీ, బాసమహేష్, వేణు, అబ్బూరి మల్లేశం గౌడ్, పులి నర్సయ్యా, వంశీ,మహేష్,రవి గౌడ్, రామకృష్ణారెడ్డి ,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు తోడుగా రోటరీ క్లబ్ ఆపి, రెడ్ క్రాస్ సొసైటీ లాంటి స్వచ్ఛంద సంస్థలు సమాజ సేవలో ముందుకు వస్తూ వారి వంతు బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న సందర్భంలో ఆయా సంస్థలకు అభినందనలు చెబుతున్నామన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా జగిత్యాల ప్రాంతంలో సేవయే పరమావధిగా తామందరము కలిసి చేస్తున్న కృషి ఫలితంగానే ఈరోజు ప్రజలందరి ఆదరణతో శాసనసభ్యుడి స్థాయికి తాను ఎదగగలిగానని అన్నారు. ప్రధానంగా ఉచిత కంటి ఆపరేషన్లు దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అర్హులైన వారికి దివ్యంగా ఉపకరణాలు విద్యార్థులకు కంటి పరీక్షలు రోటరీ గంగా పేరుతో మంచినీటి ట్యాంకులు ఏర్పాటు ఉచిత వైద్య శిబిరాలు లాంటి ఎన్నో సామాజిక కార్యక్రమాలను ఎలాంటి లాభపరీక్ష లేకుండా ఒక టీం వర్క్ గా నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వాలు పేద ప్రజల కోసం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు తోడుగా, స్వచ్ఛంద సంస్థలు చేసే కార్యక్రమాలకు అండగా నిలిచే పారిశ్రామిక వర్గాల వారు, వివిధ వ్యాపార సంస్థల వారు సిఎస్ఆర్ నిధులతో చేపట్టే నిధులు అర్హులైన వారికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. డీఎస్పీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ రోటరీ ఆపి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఇలాంటి సంస్థలు నిర్వహించే కార్యక్రమాలు పేద ప్రజలకు సమాజంలో ఎంతగానో ఉపయోగపడటం అభినందనీయమని వారు చేస్తున్న కృషి హర్షనీయమని అన్నారు.



## నేరాలు-దారుణాలు

## ఆదివారం అక్రమ మట్టి రవాణా

**-సెలవు దినం కావడంతో ఆడిందే ఆట.. పాడిందే పాట**

**-పోలీసులకు చిక్కిన టిప్పర్**

చందుర్తి / ప్రభాతవార్త:



ఆదివారం సెలవు దినం కావడంతో మట్టి అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోయింది, చందుర్తి మండలం తిమ్మాపూర్ అటవీ ప్రాంతంలో నుండి ఆదివారం జెసిపి ఏర్పాటు చేసి టిప్పర్ల ద్వారా మట్టిని తరలించారు, మట్టికి డిమాండ్ పెరగడంతో వ్యాపారులు అధిక ధరలకు మట్టిని అమ్ముతున్నారు, చందుర్తి మండలం లో ముఖ్యంగా తిమ్మాపూర్,నర్సింగాపూర్, అశీరెడ్డిపల్లె గ్రామాల్లో మట్టి దందా జోరుగా సాగుతుంది, ప్రతిరోజు మట్టి స్మగ్లర్లు రాత్రిపూట టిప్పర్ల లైట్లు ఆఫ్ చేసి మట్టిని రవాణా చేస్తున్నట్లు ప్రజలు తెలిపారు, అక్రమ మట్టి పై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నప్పటికీ పోలీసుల కన్నుగప్పి మట్టి రవాణా చేస్తున్నట్టు తెలుస్తుంది, ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు, ప్రభుత్వ పనులకు ఉచితంగా మట్టిని అందిస్తున్నప్పటికీ ప్రైవేటు పనులకు మట్టిని తరలించాలంటే భూగర్భజల శాఖ అనుమతి తప్పనిసరిగా ఉంటుంది, ఏలాంటి అనుమతులు లేకుండానే టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు, అక్రమ మట్టిని తరలిస్తుండగా పది రోజుల క్రింద నర్సింగాపూర్ గ్రామంలో ఎస్సై జిల్లేల రమేష్ టిప్పర్ ను పట్టుకొని రెవెన్యూ అధికారులకు అప్పగించగా 26 వేల రూపాయల జరిమాన విధించారు, మళ్లీ ఆదివారం అక్రమ మట్టి తరలిస్తున్న సమాచారం మేరకు ఎస్సై ప్రైవేట్ కారులో సివిల్ డ్రెస్ లో తిమ్మాపూర్ గ్రామానికి చేరుకొని అక్కడే మకాం వేసి అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు, ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, వ్యక్తిగత అవసరాలకు మట్టి కావాలంటే అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## అదనపు కట్నం కోసం వేధించిన వారిపై కేసు నమోదు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

అదనపు కట్నం కోసం వేధించిన వారిపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్ జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన ఇగ్గేటి అనూష(26)కు, పుల్లంపల్లి గ్రామానికి చెందిన బుల్లి అజయ్ కుమార్ (28)తో పెద్దలు కుదిర్చిన వివాహం జరగగా, వివాహ సమయంలో వారి తల్లిదండ్రులు ఎకరం భూమి, 8 లక్షల రూపాయలు ఇతర లాంఛనాలతో ఘనంగా వివాహం జరిపించారు.పెళ్లయిన తర్వాత వారు కొన్ని నెలలు కలిసి బాగానే ఉన్నారు .తర్వాత తన భర్త తాగుడుకు బానిసై తనని నానా బూతులు తిట్టేవాడని అట్టి విషయం తన అత్త బుల్లి రమకు, మామ కొమరయ్యకు, బావ రంజిత్, ఆరాలు మమతకు తెలియజేయగా వారు అతనికే సపోర్ట్ చేస్తూ తనని నువ్వు అదనపు కట్నంగా 5 లక్షల రూపాయలు తీసుకువస్తేనే మా ఇంట్లో ఉండాలి లేదంటే ఇంట్లో నుండి వెళ్లిపోవాలని తనని శారీరకంగా మానసికంగా వేధించి ఇంట్లో నుండి బయటకు వెళ్లగొట్టినారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇట్టి విషయంలో ఏప్రిల్ 22న పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు జరిగిన వారి ప్రవర్తనలో మార్పు రాలేదని ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంలోని భారత్ పెట్రోల్ బంక్ సమీపన, జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మపురి పట్టణానికి చెందిన తొగేటి వాసు (32) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక ఎస్సై మహేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.మృతుడు వాసు ద్విచక్ర వాహనంపై ధర్మపురి వైపు వస్తుండగా అదే సమయంలో ట్రాక్టర్ వెళ్తుంది. ద్విచక్ర వాహనం,ట్రాక్టర్ ఢీ కొట్టుకోవడంతో వాసు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించినట్టు తెలిపారు.

# ప్రధాని మోదీ బహిరంగ సభకు భారీగా తరలిన బీజేపీ నాయకులు

**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:**

హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు కోరుట్ల నియోజకవర్గం నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ఆదివారం వాహనాలలో తరలివెళ్లారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మెట్ పల్లి పట్టణం నుండి ప్రత్యేక వాహనాలలో బయలుదేరారు. బీజేపీ శ్రేణులు ప్రధాని మోదీ కి ఘన స్వాగతం పలికేందుకు ఉత్సాహంగా ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, నవభారత నిర్మాణంలో ప్రధాని మోదీ నాయకత్వం కీలకమని పేర్కొన్నారు. దేశాన్ని ప్రపంచ స్థాయిలో ముందుకు తీసుకెళ్తున్న మోదీ ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వినేందుకు కార్యకర్తలు ఉత్సాహంగా సభకు హాజరవుతున్నట్లు తెలిపారు. దేశభక్తి భావనతో ప్రతి బీజేపీ కార్యకర్త ఈ సభలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. సభకు బయలుదేరే ముందు గండి హనుమాన్ వద్ద బీజేపీ నాయకులు నినాదాలతో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. పార్టీ జెండాలు, బ్యానర్లతో కార్యకర్తలు భారీగా పాల్గొని సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో



బీజేపీ కౌన్సిలర్ బొడ్ల రమేష్, నాయకులు అరిగెల రాకేష్, సోరుపాక రమేష్, సర్పంచ్ గంట రాజేశ్వర్, ఉప సర్పంచ్ రాజు గౌడ్, సుంకేటి విజయ్, మద్దెల లావణ్య, కలిగొట శ్రీకాంత్, కొల్లిపు శ్రీనివాస్, తోకల గంగ నరసయ్య, కలాలి రాజిరెడ్డి, ధనుంజయ్, భీమనాతి విజయ్, బత్తుల శ్రీనివాస్, వరలక్ష్మి, తాళ్లపల్లి సతీష్ గౌడ్, తోపారపు రాజేందర్, కాదాస్తు శ్రీనివాస్, శ్రీరామ్, మేడిచెల్మెల రవి, చెక్కల శ్రీకాంత్, గుండవేని శేఖర్, రవీందర్ రాజు, ఇందూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య వారోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

## ప్రిన్సిపాల్ డాక్టర్ కె వెంకయ్య



**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99" రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్య వారోత్సవాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ వేడుకలను విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లో ఆదివారం రోజున బోధన, బోధనేతర సిబ్బంది సమక్షంలో విద్య వారోత్సవ వేడుకల నిర్వహణ కోసం ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఏడు రోజుల పాటు జరుగనున్న విద్య వారోత్సవ వేడుకలలో భాగంగా కళాశాల స్థాయిలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక బ్యానర్,బ్రౌచర్ ల ఆవిష్కరణ,పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో విద్యార్థులకు శిక్షణ,అదే విధంగా ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహణ,తల్లిదండ్రుల సమావేశం నిర్వహణ,గ్రంథాలయ పుస్తక ప్రదర్శన,కృత్రిమ మేధస్సుతో పాటు నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం, అర్హత గల విద్యార్థులకు మరియు కళాశాల అభివృద్ధికి సహకరించిన దాతలకు సన్మానం వంటి కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన వివరించారు.విద్య వారోత్సవ వేడుకలను విజయవంతం చేయటానికి సమిష్టి కృషి చేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య కళాశాల సిబ్బందికి మరియు విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్య వారోత్సవ వేడుకలను విజయవంతం చేస్తామని ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, దోస్త్ కో ఆర్డినేటర్ ఏ. మనోజ్ కుమార్, కామర్స్ లెక్చరర్ ఏ.అంజయ్య, బోధనేతర సిబ్బంది జుంబర్తి లక్ష్మీనారాయణ, అటుకుల బాబు,వై.శ్రీనివాస్, గొర్రె లింగం తదితరులు పాల్గొన్నారు.

# ముప్పై ఏళ్ల మురిపెం...

## -- ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సంగమం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

కాలం చక్రంలా తిరుగుతున్నా, కొన్ని జ్ఞాపకాలు మాత్రం పచ్చగానే ఉంటాయి. సరిగ్గా మూడు దశాబ్దాల క్రితం ఒకే తరగతి గదిలో పాఠాలు విని, ఒకే బెంచీపై కూర్చుని కలలు కన్న ఆ మిత్రులంతా మళ్లీ ఒకేచోట చేరారు. హుజూరాబాద్ స్థానిక వివిఎల్ఆర్ ఏసీ కన్వెన్షన్ హాల్ ఆదివారం నాటి ఈ అపురూప ఘట్టానికి వేదికైంది. హుజూరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1995-97 ఇంటర్మీడియట్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని ముఖ్య అతిథిగా హాజరు కాగా ఇంటెలిజెన్స్ ఎస్పి పుల్ల కరుణాకర్, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి బోల్లం తిరుపతి, ఒరుగంటి తిరుపతి వంటి సీనియర్ విద్యార్థులు ప్రత్యేక చొరవ తీసుకుని సమన్వయపరిచారు. వివిధ వృత్తుల్లో స్థిరపడిన పాత మిత్రులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడంలో వీరి కృషి అభినందనీయం. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను మరువకుండా గౌరవించుకున్నారు. అప్పటి అధ్యాపకులు ఎస్. మనోహరా చారి, చంద్రమౌళి, శంకర్ రావు, మహేందర్, నర్సయ్య, తులసి దాస్, మొగులయ్యలను శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేసి కృతజ్ఞతలు చాటుకున్నారు. ఈ సందర్భంగా రొంటాల సుహాసిని



మాట్లాడుతూ... తమ ఎదుగుదలకు పునాది వేసిన గురువుల ఆశీస్సులు తీసుకోవడం గర్వకారణమని విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. చిన్ననాటి మిత్రులను కలవడం అనేది వెలకట్టలేని అనుభూతినిస్తుందని పేర్కొన్నారు. పదవులు, హోదాల కంటే స్నేహమే మిన్న అని, ఇలాంటి సమ్మేళనాలు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలకు వేదిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమ కళాశాల రోజులను గుర్తు చేసుకున్నారు. చిన్ననాటి అల్లరి, పరీక్షల భయం, ఆటపాటలు.. ఇలా ప్రతి జ్ఞాపకాన్ని నెమరువేసుకుంటూ పాత రోజుల్లోకి వెళ్ళిపోయారు. ప్రస్తుతం సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్నప్పటికీ, స్నేహితుల మధ్య మాత్రం తాము మళ్ళీ ఆనాటి విద్యార్థులమేనని చాటి చెప్పారు. విందు వినోదాలతో, సెల్ఫీలతో కన్వెన్షన్ హాల్ అంతా సందడిగా మారింది.

# రామప్పలో ఆస్ట్రేలియా దేశస్తులు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**

మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయాన్ని ఆదివారం ఆస్ట్రేలియా దేశానికి చెందిన క్రెగ్ జేయిన్స్, ఆప్రిరన్ పార్డ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట టూరిస్ట్ పోలీసులు అరుణ్, శ్రీకాంత్, దేవాదాయ, పురావస్తు టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.



# మెట్‌పల్లి వార్త

# ప్రధాని మోదీ సభకు మెట్‌పల్లి నుంచి భారీగా తరలిన బీజేపీ శ్రేణులు

**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:**



హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్లో ఆదివారం నిర్వహించనున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు మెట్‌పల్లి నుంచి బీజేపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు ఆదివారం భారీగా తరలివెళ్లారు. బీజేపీ మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనుప్ రావు, వడ్డేపల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కొమ్ముల రాజుపాల్ రెడ్డి, ఏలేటి నరేందర్, గోపిడి శ్రీనివాస్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రత్నాకర్ రావు వర్ధంతి వేడుకలు

**మల్లాపూర్ ప్రభాతవార్త . . .**



మల్లాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రత్నాకర్ రావు వర్ధంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జలపతి రెడ్డి ఆదేశాల మేరకు రత్నాకర్ రావు గారు చేసిన సేవల గాను ఆయనకు ఘనంగా వర్ధంతి నిర్వహించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నూతిపెల్లి రాజం గడ్డం శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జీవన్ రెడ్డి మల్లయ్య ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మే 10:**

ములుగు జిల్లా ఏటూరునాగారం చెందిన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు కోచ్ పర్వతాల కుమార స్వామి, భావనలు తెలిపారు. హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ మూడో అథ్లెటిక్స్ ఛాంపి యన్షిప్ పోటీల్లోజి. సాయిరామ్ (యు16) విభాగంలో హైజంప్‌లో రజత పతకం, ఏ. హరిప్రియ (యు18) - జావెలిన్ త్రోలో రజత పతకం సాధించినట్లు వారు తెలిపారు.



## మండేపల్లి లో కెసిఆర్ క్రికెట్ కిట్ అందజేత



.తంగళ్ళపల్లి ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నక్క రవి ఆధ్వర్యంలో కెసిఆర్ క్రికెట్ కిట్ ను ఫాక్స్ చైర్మన్ బండి దేవదాస్,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గణప మదన్ మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ గణప శివజ్యోతి,మాజీ ఎంపిటిసి బుస్స స్వప్న లింగం చేతుల మీదుగా స్థానిక యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని యువకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తంగళ్లపల్లి దేవయ్య,బండి భాస్కర్,ధర్మారెడ్డి ప్రశాంత్, గణప నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశం.

.తంగళ్ళపల్లిప్రభాతవార్త..



తంగళ్లపల్లి మండలం ఓబు లాపూర్ గ్రామం లో నూతన గృహప్రవేశాలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి హాజరై నూతన గృహాలను ఆదివారం ప్రారం భించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు మహేందర్ రెడ్డి పట్టు వస్త్రాలు కానుక గా పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ సొంతయింటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నేరల్ల నరసింగం గౌడ్,స్థానిక సర్పంచ్ పరశురాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పరుశురాములు,నాయకులు కటకం రాజశేఖర్,బైరి నేని రాము,మునిగల రాజు,గుగ్గిల శ్రీకాంత్,మిరాల శ్రీనివాస్ యాదవ్,కొత్త రవీందర్,చేన్నమనేని ప్రశాంత్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ సభకు బయలుదేరిన భాజపా నాయకులు

ముస్తాబాద్ ప్రభాత వార్త



:హైదరాబాద్ లో ఆదివారం జరిగే మోదీ సభకు ముస్తా బాద్ మండలం కొండాపూర్,గూడెం,అవునూరు గ్రామాల బీజేపీ ఇన్చార్జి చిటినేని శ్రీనివాస్ ఆధ్వర్యములో భారీ ఎత్తున భాజపా నాయకులు కొండాపూర్ గ్రామము నుండి హైదరాబాద్ లో జరిగే మోదీ సభకు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## జనగణనకు సహకరించాలి

**తహసీల్దార్ రాచకట్ల సురేష్**

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



నేటి నుండి మండలములో జరిగే 2027 జనగణన సర్వేకు సహకరించాలని స్థానిక తహసీల్దార్ రాచకట్ల సురేష్ కోరారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ మొదటి దశలోఇండ్లు లెక్కింపు ప్రక్రియ మండలములోని అన్ని గ్రామాలలోప్రారంభం కానుందని తెలిపారు. సర్వే విషయములోమండల ప్రజలు అందరు సహకరించాలని కోరారు.గ్రామాలకు వచ్చే ఎన్యూమరే టర్లకు సహకరించి ఎలా ంటి అనుమానం ఉన్న నివృత్తి చేసుకోవాలని తహసీల్దార్ కోరారు

## పీఎం సభకు బయలుదేరి వెళ్లిన బిజెపి నాయకులు

తిరుమలగిరి మే 10 ప్రభాతవార్త.



పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్ లో జరిగే జనగ్రహ సభకి తిరుమలగిరి మున్సిపాలిటి నుండి బిజెపి నాయకులు కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మేకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని, తెలంగాణలో కూడా కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ బిజెపిని అధికారంలోకి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు వాటం బాలరాజు, కొండ సోమయ్య, కార్యదర్శులు పర్యపాటి ప్రశాంత్, వేల్పుల నాగరాజు, కోశాధికారి చీమల శ్రీకాంత్, యువమోర్చా అధ్యక్షులు భరత నాయక్, గిరిజన మోర్చా అధ్యక్షులు కృష్ణా నాయక్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మాచర్ల కార్తీక్, సోషల్ మీడియా ఇన్చార్జ అక్కనపల్లి ఉపేందర్, సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి, రూపాని వెంకన్న, నరేష్, రాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## బండీ భగీరథ ను వెంటనే అరెస్ట్ చేయాలి

తుంగతుర్తి. మే 10 ప్రభాతవార్త.



మైనర్ బాలిక ను నమ్మించి మోసం చేసి లైంగిక వేధింపులకు గురి చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ను వెంటనే అరెస్ట్ చేయాలని బి ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వేధింపులకు గురి అయినటువంటి యువతి కి ప్రభుత్వం అన్ని విధాల న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఉన్న చాటు. మాటు రాజకీయ సంబంధం తో కేంద్రమంత్రి బండి సంజయ్ కేసును నిరుగార్చాలని చూస్తున్నారని అన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ,నేరస్తున్ని చట్ట పరిధిలో శిక్షించాలని డిమాండు చేశారని అన్నారు. మైనర్ బాలిక కు న్యాయం జరిగే వరకు బి ఆర్ ఎస్ పోరాడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు సోమేష్. రమేష్. లక్ష్మయ్య ,నాగమల్లు,వెంకటేష్ ,లతీబ్, గోపగాని వెంకన్న, చింతకుంట్ల సురేష్, కొల్లూరి మహేందర్,ఆకారపు భాస్కర్ పాల్గొన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

.నూతనకల్.. ఏప్రిల్ 10 ప్రభాతవార్త.

.మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన (2005 2006) బ్యాచ్) విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్ననాటి మధుర జ్ఞాపకాలను,అనుభవాలను ఒకరికి ఒకరు పంచుకొని ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. 20 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమర వేసుకొని అమితానందాన్ని పొందినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని ముస్కాన్ పేటలో వడ్లు మరియు మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదివారం పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తూకం వేయకపోవడంతో రైతు నష్టపోయేది అవకాశం ఉందన్నారు.పండించిన పంట కొనుగోలు చేసే నాథుడు లేక ధాన్యం కుప్పల మీదనే రైతన్న ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఆరుగాలం శ్రమించి, పండించిన పంట కల్లాల్లో,కొనుగోలు కేంద్రాల్లో,మార్కెట్ యార్డుల్లో పెట్టి రైతులు నానాకష్టాలు పడుతున్నారని అన్నారు.ధాన్యం దళారులపాలు కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు.సన్న వడ్లకు బోనస్ ఇస్తామని నమ్మించి, తీరా ఇప్పుడు యాసంగి పంటకు బోనస్ లేదని మొండి చేయి చూపారని అన్నారు.ఇప్పటికైనా ధాన్యాన్ని వెంట వెంట కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నర్సింహా రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,సెస్ డైరెక్టర్ మల్లుగారు రవీందర్ రెడ్డి,ఫ్యాక్స్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి,చెరుకుపల్లి రాజిరెడ్డి,ఉడుతల వెంకటేశం,రాములు పాల్గొన్నారు.

## ప్రధాని సభకు తరలిన బీజేపీ శ్రేణులు



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

దేశ ప్రధాని నరేంద్ర మోడీ పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి హైదరాబాద్ విచ్చేయుచున్న సందర్భంగా ఆదివారం మండల బీజేపీ కార్యకర్తలు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షులు అనిల్ కుమార్,నాయకులు దీశెట్టి శ్రీనివాస్,బత్తిని సాయ గౌడ్,కొలనూరు ముత్తవ్వ,జనగాం రాజు,మండల ఉపాధ్యాక్షులు పండుగ లక్ష్మణ్,కూనబోయిన బాలరాజు,చింతలపెల్లి తిరుపతి రెడ్డి,దూది సుధీర్ రెడ్డి,పినికాసి అనిల్ కుమార్,కరికే నవీన్ కుమార్,కార్యదర్శులు లంకోజు చంద్రం,పెంటల వేణు,పిల్లి గోపాల్ తదితరులు తరలివెళ్లారు

## బిఆర్ఎస్ నేత కు బర్డే విషెస్ తెలిపిన కేటీఆర్

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మోతే మహేష్ యాదవ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను హైదరాబాదు లో మర్యా దపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు మోతే మహేష్ యాదవ్ కు కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించి,నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు.జగిత్యాల మండలం రూరల్ సోమనపల్లి గ్రామానికి చెందిన నీలం సునీతసత్యం దంపతులు,అలాగే జగిత్యాల మండలం హబ్సి పూర్ గ్రామానికి చెందిన గాదె రజితచంద్రయ్యలు తమ ఇందిరమ్మ ఇళ్లలో గృహ ప్రవేశం చేశారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ఇళ్లను ప్రారంభించారు.అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను కానుకగా అందజేసి,వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.పేదల సొంతింటి కల సాకారం కావడం సంతోషకరమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ గృహ ప్రవేశ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి,మాజీ జెడ్పీటీసీ ఎల్లారెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ కొలుగురి దామోదర్ రావు,పాక్స్ చైర్మన్ సందీప్ రావు,బాల ముకుందం,



సర్పంచులు చెవుల గంగన్న,రాజేందర్, మల్లయ్య,హరీష్,పరశురామ్ గౌడ్,మహేష్, మాజీ సర్పంచులు మహేశ్వర రావు,అంజన్న, రాజేశ్వర్ రెడ్డిలతో పాటు నాయకులు మోహన్ రెడ్డి,గంగాధర్,ఆశన్న,గంగారెడ్డి, భూమయ్య, సునీల్ ఇతర ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సభకు భారీగా కదిలిన కమల దళం

### -అధ్యక్షుడు ఆడెపు నరసయ్య ఆధ్వర్యంలో జన సమీకంణ

**బీర్‌పూర్ ప్రభాత వార్త.**



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం నుండి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటున్న భారీ బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.మండల బిజెపి అధ్యక్షులు ఆడేపు నరసయ్య ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి బిజెపి శ్రేణులు ఉత్సాహంగా బయలుదేరాయి. దాదాపు ..9,400 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని శ్రీకారం చుట్టనున్న తరుణంలో, ఈ చారిత్రాత్మక సభను విజయవంతం చేసేందుకు బీర్పూర్ మండలం నుండి భారీగా జన సమీకరణ చేపట్టారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆడేపు నరసయ్య మాట్లాడుతూ"దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు తెలంగాణ అభివృద్ధికి ఇస్తున్న ప్రాముఖ్యతను చూసి ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. బీర్పూర్ మండలం నుండి ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. మోడీ గారి ఖిడబుల్ ఇంజిన్ సర్కార్ఖి నినాదంపై తెలంగాణ ప్రజల్లో నమ్మకం పెరిగింది. ఈరోజు సభతో రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చరిత్ర మొదలవుతుంది అని తెలిపారు.బీర్ పూర్ నుండి బయలుదేరిన వాహనశ్రేణి జై కిసాన్, భారత్ మాతా కీ జై మరియు మోడీ మోడీ నినాదాలతో హోరెత్తింది. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు మోడీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన (టి.ఆర్.ఎస్) పార్టీలో చేరిన బీర్ పూర్ యువకులు

### పార్టీ పటిష్టతకు పనిచేస్తామంటూ ప్రకటన

**బీర్‌పూర్ ప్రభాత వార్త:**

తెలంగాణ రక్షణ సేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో చేరికలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బీర్పూర్ మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన యువకులు సామల వెంకటేష్, పర్వతం వెంకటేష్ లు హైదరాబాద్‌లోని మాజీ ఎమ్మెల్సీ కవిత నివాసంలో ఆమె సమక్షంలో పార్టీలో అధికారికంగా చేరారు.హైదరాబాద్ చేరుకున్న బీర్ పూర్ యువకులకు కవిత పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై, ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో వారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సామల వెంకటేష్ , పర్వతం వెంకటేశులు మాట్లాడుతూ "తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆశయాలకు అనుగుణంగా, కవిత నాయకత్వంలో పనిచేయడం సంతోషంగా ఉంది. బీర్పూర్ మండలంలో,



ముఖ్యంగా కండ్లపల్లి గ్రామ అభివృద్ధికి మరియు పార్టీ పటిష్టతకు నా శాయశక్తులా కృషి చేస్తామన్నారు. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని." తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నాయకులు పునుగోటీ పవన్ రావు, భూక్య నందు నాయక్ మరియు కార్యకర్తలు పాల్గొని యువకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సారంగాపూర్ ప్రభాతవార్త:**



సారంగాపూర్ మండలము లో ని లచ్చక్క పేట గ్రామంలో ఎల్లమ్మ తల్లీ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఆదివారం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ దయతో పాడి పంటలు ,ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.హిందూ ధర్మ రక్షణకు అందరూ పాటుపడాలన్నారు ఇతర మతాలను గౌరవించాలి మన సంస్కృతి సంప్రదాయాలు ప్రేమిస్తూ భక్తి తో ఆరాధించాలి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్మికులుగౌడన్న లకు రక్షణ గా కాటమయ్య కిట్ల ను ఎంతో నాణ్యత తో పరిశోధన చేసి అందిస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం బీద మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం కృషి చేస్తుంది అని,ఉచిత కరెంట్, సన్న బియ్యం,ఇందిరమ్మ ఇళ్ల మంజూరు,రేషన్ కార్డులు పంపిణీ వంటి గొప్ప కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుంది అని అన్నారు.ప్రజలందరికీ 5 లక్షల ఇందిరమ్మ బీమా పథకం అమలు చేయాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని త్వరలో అమలు చేస్తుందని అన్నారు.జగిత్యాల ప్రాంత అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా అన్నారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు రమ భాస్కర్ ,శంకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ కోల శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,మాజీ పాక్స్ చైర్మన్ మల్లారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ శ్రీదర్, బేతి శంకర్ రెడ్డి, తోట మల్లయ్య ,జంగిలి మహేష్ ,యవుసం గంగాధర్ ,బిట్ల రమేష్, ఉప సర్పంచ్ మైధం ప్రభాకర్ ,తోట లక్ష్మణ్,సర్పంచులు, రమేష్,బాపిరాజు,శేఖర్,శ్రీనివాస్,రాధారాజు,శేఖర్,మేకల శేఖర్, వార్డు సభ్యులు ఫోరమ్ నామ్ గౌడ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవం

**జగిత్యాల టౌన్ ప్రభత వార్త:**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఆదివారం అసోసియేషన్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా లో వివిధ రంగాల్లో తమ కొడుకులను, కూతుర్లను ప్రయోజకులుగా తీర్చి దిద్దిన 12మంది మాతృ మూర్తులను సన్మానించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పిల్లలను కనిపెంచి వారు ప్రయోజకులుగా ఎదగడానికి సర్వ శక్తులు దారబోసిన తల్లులను జీవిత చరమాంకములో ఆ పిల్లలు కంటికి రెప్పలా కాపాడు కోవాలని,పోషించకుండా ఏడిపించ వద్దని తమ అసోసియేషన్ తరపున సూచించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సీ. హన్మంత్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు ఎం. డి. యాకుబ్, సత్యనారాయణ,శ్రీమంజరి,కరుణ, విజయలక్ష్మి,గంగము జలజ, సింగం పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



పట్టణంలో చింతకుంటవాడలో శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో భానువాసరే వైశాఖ మాసం శుక్ల పక్షం అష్టమిపర్వదినం సందర్భంగా సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం సూర్య భగవానుని విశిష్టత ఆదివారం - సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు ఆదివారం సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం,ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.తదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవాన్కు భక్తులు ముడుపులు కట్టారు యిట్టి కార్యక్రమములో ఫౌండర్ !!చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ వోద్నాల శ్రీనివాస్, ట్రస్టీ గట్టు రాజేందర్ సహాయ కోశాధికారి వడ్ల గట్ట గోపి , సహాయ కార్యదర్శి భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, జనార్దన్,ఎలిమెళ్ల సత్యనారాయణ,యాంసాని శంకరయ్య, కావ్యశ్రీ,చంద్ర శేఖర్ అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ్ రావును సన్మానించిన పిఆర్‌టియు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ఇటీవల నూతనంగా ఎంపికైన తొలి తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువాడి నర్సింగరావు కు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించిన జగిత్యాల పి ఆర్ టి యు టిఎస్ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి ధన్నపున్నేని వేణు గోపాల్ రావు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పూటూరి మహేశ్ తదితరులు పాల్గొన్నారు



## నేటి నుండి విద్యా వారోత్సవాలు

### -- ఎంఈఓ

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

ఈనెల 11 నుండి 17వ తేదీ వరకు విద్యాశాఖ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ అన్నారు. 11న పాఠశాలల్లో నూతన గదుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తారని అన్నారు. మే 11 నుండి 25 తేదీ వరకు మండలంలోని హుజురాబాద్ చెల్పూర్ గ్రామాలలోని పీఎం శ్రీ పాఠశాలల్లో సమ్మర్ క్యాంపులు నిర్వహణ, క్రీడలు, యోగా, కళలు, కథలు, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు. 12న పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు జూన్ మూడవ తేదీ వరకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం, 13న సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులతో విద్యాభివృద్ధిపై వర్క్‌షాపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. 14న జయశంకర్ బడిబాట మెగా తల్లిదండ్రులతో సమావేశాలు కార్యక్రమాలు, 15న గ్రంథాలయ దినోత్సవం, 16న కళా ఉత్సవాల కార్యక్రమాలు, 17న విద్యా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించడంతో ముగుస్తాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, అభివృద్ధికి అందరూ సహకరించాలని ఎంఈఓ కోరారు.



## రైతాంగ సమస్యలను నెరవేర్చాలి

### -- సిపిఎం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

కొనుగోలు కేంద్రాల్లో రైతులు హరిగోశ పడుతున్నారని, వెంటనే రైతాంగ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం హుజురాబాద్ లో సిపిఎం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్నదాతలు కొనుగోలు కేంద్రాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాల్సిన కిందిస్థాయి అధికారులే మామూళ్లకు కక్కుర్తి పడి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. తేమ, తాలు పేరుతో క్వింటాల్ ధాన్యానికి 5 నుండి 8 కిలోలు కోత విధిస్తున్నారని, ఏ గ్రేడ్ ధాన్యాన్ని కామన్ గ్రేడ్ కింద రైస్ మిల్లర్లు దిగుమతి చేసుకుంటున్నా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటి అని అన్నారు .

కొనుగోలు సెంటర్లలో కనీస సౌకర్యాలైన మంచినీరు, టార్పాలిన్ లు, టెంట్లు, వాష్ రూమ్ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లారీల కొరతను పరిష్కరించాలన్నారు. మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ఆలస్యం చేయొద్దు అన్నారు. అన్ని రకాల పంటలకు క్వింటాల్ కు 500 బోనస్ వెంటనే రైతులు అకౌంట్ లో జమ చేయాలని, రైతు భరోసా నిధులు జమ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా నిధులు యాసంగి ప్రారంభంలో ఇవ్వాల్సిన డబ్బులు యాసంగి పూర్తయినప్పటికి రైతులు అకౌంట్ లో జమ చేయకపోవడం రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతుందన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ఈనెల 11న ధర్నా ఉంటుందని, ధర్నాను జయప్రదం చేయాలన్నారు. మండల కేంద్రంలో నిర్మించిన 500 రెండు పడక గదుల ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలన్నారు. సంవత్సరాలు గడుస్తున్న ఎవరికి ఇండ్లను కేటాయించకపోవడం మూలంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా తయారయ్యాయన్నారు. నెల రోజుల్లో అర్హులైన పేదలను గుర్తించి, రాజకీయాలకు అతీతంగా రెండు పడక గదుల ఇళ్లను కేటాయించాలని, లేనియెడల అర్హులైన లబ్ధిదారులతో ఇండ్లను స్వాధీనం చేసుకొని పేదలు నివాసం ఉంటారని అన్నారు. హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ప్రభుత్వం అనుమతి లేని ప్రైవేటు ఆసుపత్రులను మూసి వేయాలని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. నీటి ఎద్దడి నివారణకు అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎక్కడికి అక్కడ చలివేంద్రాలు, అంబలి కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు చంద్రయ్య, కొప్పుల శంకర్, ప్రతాప శ్రీనివాస్, చంద్రయ్య, ఉమ్మడి దేవేందర్, బొరగాల కుమార్, ఇమ్మడి శ్రీకాంత్, రావపల్లి సారయ్య తదితరులు పాల్గొన్నారు.




## తల్లి అంటేనే దైవానికి, ధైర్యానికి ప్రతిరూపం.....

**తల్లి దీవెనలతోనే ఉపాధ్యాయులుగా స్థిరపడ్డాం.....**

**జమ్మికుంట బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినిలు...**

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:**

తల్లి అంటేనే దైవానికి ధైర్యానికి ప్రతిరూపమని జమ్మికుంట ప్రభుత్వ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినిలు అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మే నెల రెండవ ఆదివారం అంటేనే తల్లి ప్రేమకు ప్రతిరూపంగా నిలిచే రోజు మాతృ దినోత్సవం అనితల్లి ప్రేమను గుర్తు



చేసుకుంటూ స్థానిక జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన మహిళా ఉపాధ్యాయినిలు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరాకాష్టానికి ప్రతి రూపమే తల్లి అనినిస్వార్ధ ప్రేమ, త్యాగాలకు ప్రతిరూపమే తల్లి అని గుర్తు చేశారు. తల్లి అంటేనే దైవానికి, ధైర్యానికి చిహ్నంగా భావించారు. కుటుంబాన్ని నడుపుకుంటూ కష్ట సమయాలలో బిడ్డలకు అండగా నిలబడడం, బాధ్యతలను తల్లి ఎంతో ప్రేమతో నిర్వర్తిస్తుందని గుర్తు చేసుకున్నారు. తల్లిని సంతోష పెట్టేందుకు మన భావాలను ఆమెతో పంచుకునేందుకు మంచి అవకాశంగా భావించారు. తల్లీ, బిడ్డల మధ్య సంభాషణ, సంబంధం పరిశోధనలకి ఒ హాట్ టాపిక్ గా మారింది. ప్రాంతానికి, భాషకి అతీతంగా ప్రపంచంలోని ప్రతి తల్లి తన బిడ్డని లాలిస్తూ ప్రయోజకులుగా మారుస్తుందని తెలిపారు. మేము మా జీవితంలో స్థిరపడడానికి మా తల్లి ప్రధాన కారణమని, తల్లి యొక్క ప్రేమ, అభిమానం వెలకట్టలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు యేసుమని, వనజ, ప్రవంతి, జ్యోతి, శైలజ, పద్మ, ప్రేమలత, త్రివేణి, లక్ష్మి, తిరుమల, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ యువనేతకు సముచిత గౌరవం

### -- జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా చిట్యాల రేవంత్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణానికి చెందిన చురుకైన యువ నాయకుడు చిట్యాల రేవంత్ పార్టీ పట్ల చూపుతున్న నిబద్ధతకు గుర్తింపు లభించింది. యూత్ కాంగ్రెస్‌లో నిరంతరం శ్రమిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న రేవంత్‌ను అధిష్ఠానం జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించింది. గతంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన, పదవుల కన్నా పార్టీ క్షేత్రస్థాయి బలోపేతమే లక్ష్యంగా పనిచేయడంతో ఈ పదోన్నతి దక్కింది.

**-- వొడితల ప్రణవ్ సమక్షంలో ఘన సన్మానం**

ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ తనను కలిసిన రేవంత్‌ను శాలువాతో సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. క్రమశిక్షణతో పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధి కోసం మరింత ఉత్సాహంతో పనిచేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మొగిలి, మార్కెట్ డైరెక్టర్ బండారి సదానందం, కాంగ్రెస్ నాయకులు చల్లూరి రాహుల్, రేణికుంట్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## పారమిత విద్యార్థిని ప్రభంజనం

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

కాగ్నిటివ్ స్కోర్ ఎఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక శిశాగ్నిచాంప్ ఇండియా స్కాలర్‌షిప్ తెలంగాణ 2026ఖి ఫలితాల్లో కరీంనగర్ పారమిత హెరిటేజ్ స్కూల్ విద్యార్థిని ఎం. యువన అద్భుత ప్రతిభ కనబరిచిందనీ స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో ఆదివారం పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని జిల్లాకు,



విద్యాసంస్థకు గర్వకారణంగా నిలిచిందనీ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల నుండి దాదాపు 1,12,733 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారనీ, మొదటి దశలో లక్షకు పైగా విద్యార్థుల నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 100 మందిని తుది దశకు ఎంపిక చేశారు. రెండవ దశలో (ఫైనల్స్‌లో) కఠినమైన పోటీని ఎదుర్కొని, మిడిల్ స్టేజ్ విభాగంలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఎం. యువన రాష్ట్ర స్థాయిలోనే మొదటి ర్యాంకును సాధించిందని పేర్కొన్నారు. విజేతకు ఒక లక్ష రూపాయలు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. విద్యార్థుల ఆలోచనా సామర్థ్యాన్ని, సృజనాత్మకతను పెంపొందించేలా పారమిత అందిస్తున్న నాణ్యమైన శిక్షణకు ఈ అవార్డు ఒక నిదర్శనమని పారమిత విద్యాసంస్థల ఛైర్మెన్‌డా. ఇ. ప్రసాదరావు తెలిపారు. డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపల్ గోపికృష్ణ పరాంకుశం, కోఆర్డినేటర్లు నాగరాజు, రాము తదితరులు, విద్యార్థిని యువనను ప్రత్యేకంగా అభినందించారు.

## బిసి జేపిసి ఆధ్వర్యంలో పలువురికి సన్మానం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ఇటీవల హుజురాబాద్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులుగా ఎంపికైన జమదగ్ని, ఆలేటి సుశీల, ఎండి. అలీమ్, ఫరీదా బేగం లతో పాటు మహిళా నాయకురాలు పుల్ల రాధల ను ఆదివారం బిసి జేపిసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి జేపిసి గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, ఏంపి డైరెక్టర్ బండారి సదానందం, జేపిసి నాయకులు సాగర్, వీరస్వామి, హరికిషన్, మల్లేశం, మనోజ్ కుమార్, ఎండి. ఆశు, బుచ్చి రాజం, అమరేందర్, సురేష్ బాబు, వెంకటేశ్వర్లు, దిల్ శ్రీనివాస్, క్రాంతి, నరసింహా చారి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఊరు కోసం... ఒక్క రోజు... ..

### పారిశుధ్యమే ప్రధానం స్వచ్ఛ కమలాపూర్ కుశ్రీకారం..

### కన్నతల్లి లాంటి ఊరి కోసం ఒక్క రోజు కేటాయించండి

### సర్పంచ్ పబ్బు సతీష్

కమలాపూర్: ప్రభాత వార్త.

"పుట్టిన ఊరు పుణ్యభూమి" అనే మాటను ఆచరణలో చూపిస్తూ కమలాపూర్ గ్రామం పారిశుధ్య విప్లవానికి శ్రీకారం చుట్టింది. గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ నేతృత్వంలో "ఊరి కోసం ఒక్క రోజు" పేరుతో చేపట్టిన శ్రమదాన కార్యక్రమం గ్రామస్తుల్లో స్పూర్తిని నింపుతోంది.కన్నతల్లి లాంటి మన ఊరి బాగు, మనందరి ఆరోగ్యం కోసం మన సమయంలో కేవలం ఒక్క రోజు కేటాయిస్తే చాలని సర్పంచ్ పబ్బు సతీష్ హన్మకొండ జిల్లా కమలాపూర్ యువతీ యువకులకు, గ్రామ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. "స్వచ్ఛ కమలాపూర్" లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభించారు.

**శ్రమదానంలో భాగస్వాములైన ప్రజాప్రతినిధులు**

ప్రారంభోత్సవంలో భాగంగా సర్పంచ్ పబ్బు సతీష్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామస్తులతో కలిసి రోడ్లు, డ్రైనేజీలను శుభ్రం చేశారు. పారిశుధ్య సిబ్బందికి తోడుగా చేతులకు గ్లౌజులు, చేతికి చీపుర్లు పట్టుకుని మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. గ్రామ నాయకులే స్వయంగా రంగంలోకి దిగడంతో యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**పారిశుధ్యం అందరి బాధ్యత**

ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ.. కమలాపూర్ పెద్ద గ్రామం కావడం, అందుకు తగ్గట్టు పారిశుధ్య సిబ్బంది తక్కువగా ఉండటంతో పరిశుభ్రత పరిరక్షణ పెద్ద సవాలుగా మారిందన్నారు. ప్రభుత్వ యంత్రాంగంపై ఆధారపడకుండా ప్రజలను భాగస్వాములను చేస్తేనే గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచగలమనే ఉద్దేశంతో "ఊరి కోసం ఒక్క రోజు" కార్యక్రమనికి శ్రీకారం చుట్టామని తెలిపారు.ఇకపై ప్రతి నెలా రెండు రోజులు వార్డుల వారీగా సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు కలిసి శ్రమదానం నిర్వహిస్తామని వెల్లడించారు. అలాగే ఉద్యోగ, ఉపాధి నిమిత్తం ఇతర ఊర్లలో స్థిరపడిన కమలాపూర్ వాసులు కూడా నెలకు ఒక్కరోజు గ్రామానికి వచ్చి శ్రమదానంలో పాల్గొని గ్రామస్తులకు స్పూర్తినివ్వాలని కోరారు.

**స్వచ్ఛతే లక్ష్యం**

మురుగు కాలువల శుభ్రత, రోడ్ల వెంబడి ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించడం, మొక్కల సంరక్షణ, పరిసరాల పరిశుభ్రత ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలని సర్పంచ్ తెలిపారు. గ్రామాభివృద్ధిని కోరుకునే ప్రతి యువతీ యువకుడు, గ్రామస్తుడు వారంలో ఒక రోజు మన ఊరి కోసం కేటాయించాలని, మనందరి కృషితో కమలాపూర్‌ను ఆదర్శ గ్రామంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు."రండి, మాతో కలిసి చేతులు కలపండి. పారిశుధ్య పరిరక్షణ మనందరి బాధ్యత" అని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## తెలంగాణ జన సమితి పార్టీ 4వ ప్లీనరీ విజయవంతం చేయండి..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

తెలంగాణ జన సమితి (టీజేఎస్) పార్టీ 4వ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి పిలుపునిచ్చారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలో ప్లీనరీకి సంబంధించిన వాల్ పోస్టర్‌ను టీజేఎస్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షుడు పల్లెర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అరికిల్ల స్రవంతి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో నిత్యం పోరాడుతున్న ఏకైక పార్టీ తెలంగాణ జన సమితి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ రథసారథి,ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి ప్రజల పక్షాన నిలుస్తోందని ఆమె గుర్తు చేశారు.ధన ప్రవాహంతో సంబంధం లేని నైతిక రాజకీయాల కోసం టీజేఎస్ కృషి చేస్తోందని స్రవంతి పేర్కొన్నారు. "కాళోజీ నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్ వంటి మహనీయులు ఆశించిన తెలంగాణ పునర్నిర్మాణమే మా లక్ష్యంగా ఆ దిశగా అడుగులు వేస్తూ, పారదర్శకమైన పాలన కోసం ప్రజలను చైతన్యపరుస్తున్నామని ఆమె తెలిపారు.ఈ నెల 12వ తేదీన, హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన 4వ రాష్ట్ర ప్లీనరీ సమావేశానికి జమ్మికుంట మండలం నుంచి కార్యకర్తలు, నాయకులు మేధావులు అధిక సంఖ్యలో తరలిరావాలని జమ్మికుంట మండల అధ్యక్షుడు పల్లెర్ల శ్రీనివాస్ కోరారు. ఈ ప్లీనరీ ద్వారా పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించనున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అరికిల్ల భానుచందర్, పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.



## 43 ఏళ్ల సుదీర్ఘ కాలం తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం.....

### ఘనంగా 1982;83 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట పట్టణంలోని డీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం 1982 83 సంవత్సరం10వ తరగతి బ్యాచ్ ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.43ఏళ్ల సుదీర్ఘకాలం అనంతరం అందరూ ఒకేచోట కలుసుకోవడంతో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.చిన్ననాటి స్నేహితులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుని పాత జ్ఞాపకాలను తలచుకున్నారు. తరగతి గదిలో చేసిన అల్లర్లు, ఆటలు, గురువుల ప్రేమ, శిక్షలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ జీవిత ప్రయాణాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ఆహ్వానించారు.వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.గురువులు కూడా విద్యార్థులను చూసి భావోద్వేగానికి లోనయ్యారు. విద్యార్థుల ఎదుగుదల తమకు గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన పాఠశాల అప్పటి ఉపాధ్యాయులు దేవేందర్ రెడ్డి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ సమ్మేళనం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఎదగడం గర్వకారణమని చెప్పారు. ఇలాంటి సమావేశాలు స్నేహబంధాలను మరింత బలపరుస్తాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి,పూర్వ విద్యార్థులు బి ఐలయ్య, గొల్లపల్లి రవీందర్, రావుల సారంగపాణి,మురళి, ఇతర పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## కొరపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా పింగిలి రమేష్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మండలంలోని కోరపల్లి మత్స్య పారిశ్రామిక సహకార



సంఘం అధ్యక్షుడిగా పింగిలి రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కోరపల్లికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయగా ఎన్నికల్లో అధ్యక్షునిగా పింగిలి రమేష్, ఉపాధ్యక్షునిగా టంగుటూరి రామ్మోహన్,సెక్రెటరీగా మద్దెర్ల రమేష్, డైరెక్టర్లుగా కొండవేనా పోషాలు, టంగుటూరి సంజీవ్, పింగిలి సంపత్, టంగుటూరి ఉమేష్, తీగల మల్లేష్, టంగుటూరి శ్రీనివాస్ లను సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగ్నిది.ఈ ఎన్నికల్లో ఎలక్షన్ అధికారిగా జిల్లా అసిస్టెంట్ రిజిస్టార్ అరుణ జ్యోతి వ్యవహరించారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్సై సతీష్ కు సన్మానం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట పట్టణ ఎస్సైగా విధులు నిర్వహించి జమ్మికుంట ప్రజలందరికీ స్నేహపూర్వకంగా మెదిలి మంచి సేవలందించి ప్రజల




మండలాలు పొంది పట్టణ యువతకి స్ఫూర్తిదాయకంగా నిలిచి బదిలీపై వెళుతున్న ఎస్సై సతీష్ ను జమ్మికుంట యువత శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. జమ్మికుంట నుండి సిద్దిపేట కమీషనరేట్ పరిధిలోని మిరుదొడ్డి ఎస్ హెచ్ ఓ గా వెళ్తున్న ఎస్సై సతీష్ ఇదే స్ఫూర్తితో అక్కడి ప్రజలకు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట యువత పాతకాల ప్రవీణ్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డీ, రాజకుమార్, అంబాల అరుణ్, నాగరాజు ,వెంకటేష్, ప్రకాష్ రాజ్, సంతోష్, అభినయ్ పాల్గొన్నారు.

## మోడీ సభకు తరలి వెళ్లిన నేతలు.

వీణవంక, ప్రభాత వార్త:

హైదరాబాద్ మహానగరంలో తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం కోట్లాది రూపాలయతో శంకుస్థాపనలు చేసేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేస్తున్న సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన బి జె పి బహిరంగ సభ కు వీణవంక మండల కేంద్రంతో పాటు మండలము లో నీ చల్లూరు,ఎలబాక,గంగారం,దేశాయి పల్లి ,మల్లారెడ్డి పల్లి,కొండపాక, బేతిగల్,ఇప్పల పల్లి గ్రామాల నుండి నేతలు, కార్యకర్తలు బస్ లలో అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.ఈ సభకు బీజేపీ నేతలు పెద్ది మల్లా రెడ్డి, ఎ నగంటి శ్రీనివాస్,రామిడి ఆదిరెడ్డి సర్పంచులు దాట్ల వీరస్వామి, నల్లగొని రాజారాం,సంధ్య సందీప్,యార్ల శ్రీనివాస్,రజిత శ్రీనివాస్,సారమ్మ సారయ్య లతో పాటు తదితరులు తరలివెళ్లారు.



# ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నాం

ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లిలో పదవ తరగతి టాపర్లకు సన్మానం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదవ తరగతిలో సత్తా చాటడం పట్ల ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు హర్షం వ్యక్తం చేశారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, 500 పైగా మార్కులు సాధించిన 98 మంది విద్యార్థుల విజయానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను శాలువాలతో సన్మానించి, మెమోంటోలను అందజేసి, వారందరినీ అభినందించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తున్నామని విజయరమణ రావు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, మండల విద్యాధికారి



టి సురేందర్ కుమార్, కౌన్సిలర్లు గుజ్జుల కుమార్, మంథని నర్సింగ్, శ్రీకాంత్, కటికనపల్లి రవికుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొంకూరి అవినాష్, గర్ల్స్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు అరుణ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్య వారోత్సవాలను విజయవంతం చేయాలి

**ఓదెల,ప్రభాతవార్త:**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే 11 నుండి 17 వరకు అన్ని పాఠశాలల్లో విద్యా వారోత్సవాలను నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు తెలిపినట్లు ఎంఈఓ వై రమేష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, కమ్యూనిటీ సభ్యుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలి.మే 11న పునాది దినోత్సవం విద్యార్థుల భాగస్వామ్యంతో వేసవి శిబిరాల ను ఏర్పాటు చేయాలి.పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం. పాఠశాల ఆవరణ శుభ్రత మరియు మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలి.మే 12న ఎస్ఎస్సి రెమెడియల్ క్యాంపులు చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి సంబంధిత ఉపాధ్యాయులు బోధనా ప్రణాళికను సిద్ధం చేసి, అటెండెన్స్ నిర్వహించాలి.మే 13 న సర్పంచ్‌లతో వర్క్‌షాప్ (నియోజకవర్గ స్థాయి) పాఠశాల అభివృద్ధి, అడ్మిషన్లు, మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యంపై చర్చించాలి.గ్రామ విద్యా కమిటీలు మరియు స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకోవాలి.మే 14న ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అలాగే ఉపాధ్యాయులందరూ బడి బాట లో పాల్గొనాలి పాఠశాల స్థాయిలో ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 2:00 వరకు మెగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలి.విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యాలు మరియు పాఠశాల అభివృద్ధిపై తల్లిదండ్రులతో చర్చించాలి.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలి ఉపాధ్యాయుల హాజరు నివేదికను ఎంఆర్సి కి సమర్పించాలి మే 15 న గ్రంథాలయ దినోత్సవం పఠన పోటీలు, కథలు చెప్పడం, పుస్తక ప్రదర్శన వ్యాసరచన పోటీలు నిర్వహించాలి లైబ్రరీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాలి మే 16న కళలు, క్రాఫ్ట్ సాంస్కృతిక దినోత్సవం(జిల్లాస్థాయి)డ్రాయింగ్, పెయింటింగ్, క్రాఫ్ట్ వర్క్స్, పాటలు, నృత్యం ,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించి, వారి నైపుణ్యాలను ప్రదర్శించాలి.మే 17న విద్యా విజయోత్సవం (జిల్లా స్థాయి కార్యక్రమం) పదవ తరగతి పరీక్షల్లో 540 అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను జిల్లా స్థాయిలో సన్మానిస్తారని అర్హులైన విద్యార్థుల వివరాలను పాఠశాలలు వెంటనే పంపాలి. ప్రధానోపాధ్యాయులందరూ తమ పాఠశాల వారీగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుని, ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎంఈఓ రమేష్ తెలిపారు

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

గ్రామాల సమగ్రాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు. మండలంలోని దుబ్బపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి ఆయన స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని,ప్రజల సహకారంతో గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం



అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ,రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాదిగల ఓటు మాదిగలకే

మాదిగ మహాశక్తి కోర్ కమిటీ మెంబర్ ఆసంపల్లి శ్రీనివాస్

రాజకీయ చైతన్యం కోసం మాదిగ శక్తి ఏర్పాటు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** మాదిగల ఓటు మాదిగలకే అని మాదిగ మహాశక్తి కోర్ కమిటీ మెంబర్ ఆసంపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 17న జిల్లా కేంద్రంలోని ఏంబీ గార్డెన్ లో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి మాదిగ మహాశక్తి సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మెజార్టీ జనాభా కలిగిన మాదిగలను రాజకీయ పార్టీలు సామాజికంగా, రాజకీయంగా అణచివేస్తున్నాయని విమర్శించారు. మాదిగలను చిన్నచూపు చూస్తున్న పార్టీల వైఖరికి నిరసనగా, తమ సామాజిక వర్గాన్ని అన్ని రంగాల్లో చైతన్య పరిచేందుకు మాదిగ శక్తిని ఏర్పాటు చేశామని వివరించారు. ప్రతి నియోజకవర్గంలో 50000 మందికి పైగా ఉన్న మాదిగలను గుర్తించే పార్టీలకే ఓటు వేస్తామని, తమను వ్యతిరేకించే వారిని తరిమికొడుతామని స్పష్టం చేశారు. ఈనెల 17న ఆదివారం నాడు జరిగే ఈ భారీ సభకు మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు ముఖ్య అతిథిగా హాజరవుతారని వెల్లడించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మాదిగ ఉద్యోగులు, విద్యార్థులు, సామాజికవేత్తలను ఘనంగా సత్కరిస్తామని చెప్పారు. మాదిగల ఆత్మగౌరవ సభను విజయవంతం చేసేందుకు పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామం నుండి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం వైస్ ప్రెసిడెంట్ మామిడిపల్లి బాపయ్య, కుక్క అశోక్, కొంకటి లింగమూర్తి, ఏఐఎఫ్బీ పార్టీ నాయకులు కుక్క శ్రావణ్ కుమార్, మైస రాజేష్, ఆర్నకొండ వెంకన్న, శ్రావణ్, విజయ్, శ్రీనాథ్, తిరుమల్, నరేందర్ పాల్గొన్నారు.




# పెద్దపల్లి వార్త

## అత్యవసర చికిత్సతో ఊపిరితిత్తుల్లో నీటిని తొలగించి కాపాడిన వైద్య బృందం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**





పెద్దపల్లి పట్టణానికి చెందిన 80 ఏళ్ల వృద్ధురాలు శనివారం రోజున తన ఊపిరితిత్తుల్లో నీరు చేరి తీవ్రమైన ఆయాసంతో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగింది. ఆ సమయంలో డ్యూటీలో ఉన్న డాక్టర్ , పేషెంట్ మనుమడు వెన్నంపల్లి వాస్తవ్యులు అయిన రవి కరబుజ ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.శ్రీధర్ కు ఈ విషయం గురించి వివరించారు. పరిస్థితి తీవ్రతను గమనించిన సూపరింటెండెంట్ వెంటనే స్పందించి, ఆసుపత్రిలో పనిచేస్తున్న పల్మనరీ మెడిసిన్ వైద్యుడు కిరణ్‌కు సమాచారం అందించారు. కిరణ్ తక్షణమే స్పందించి సదరు మహిళకు అత్యవసర చికిత్స ప్రారంభించి, ఊపిరితిత్తులలో పేరుకుపోయిన నీటిని విజయవంతంగా తొలగించడం జరిగింది. ఈ చికిత్స అనంతరం ఇప్పుడు ఆ మహిళ పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా ఉంది. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ కె.శ్రీధర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచి ప్రాణాలు కాపాడిన కిరణ్‌ను, అతనికి సహకారం అందించిన ఫిజియన్ వినయ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందడం పట్ల పేషెంట్ బంధువులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు, వైద్య బృందానికి తమ ధన్యవాదాలు తెలియజేశారు.

## ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి

**ఓదెల, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది ఆదివారం కావడం వలన రాష్ట్రం నలుమూలల నుండి అలాగే వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలలో భక్తులతో సందడిగా నెలకొంది వచ్చిన భక్తులు శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఆలయం పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసినా భక్తుల సందడి ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ఓదెల మల్లన్న ను కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లన్న ఆని భక్తులు అంటారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య,ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేశారు.

## ఆకుల స్వామి వివేక్ పటేల్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్‌ను బీఆరఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు. పెద్దపల్లి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆకుల స్వామి వివేక్ పటేల్‌ను ఆయన పరామర్శించి,



ఆరోగ్య వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన అన్ని వైద్య సేవలను కల్పించాలని, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. మాజీ ఎమ్మెల్యేతోపాటు ప్రవీణ్, మారుతి , తుమ్మ శ్రీనివాస్ పటేల్, సాయి పటేల్ తదితరులు ఉన్నారు.

## పట్టణం నుండి భారీగా తరలిన బిజెపి కార్యకర్తలు



చొప్పదండి,ప్రభాతవార్త:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి బహిరంగ సభకు ఆదివారం చొప్పదండి పట్టణం నుండి భారీ సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా తరలివెళ్లారు. దేశ అభివృద్ధి, జాతీయత, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మోదీ గారికి మద్దతుగా కార్యకర్తలు నినాదాలతో సభ ప్రాంగణాన్ని కిక్కిరిసేలా చేశారు. ఈ సందర్భంగా చొప్పదండి పట్టణ బీజేపీ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. మోదీ గారి నాయకత్వంలో దేశం ప్రపంచ స్థాయిలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. చొప్పదండి పట్టణం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొనడం పార్టీ బలోపేతానికి నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ,జిల్లా కౌన్సిల్ మెంబెర్ గుండేటి శివశంకర్ ,జిల్లా బి జె వై ఎం నాయకులు మంచికట్ల మల్లేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి చల్లా అనూప్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు అమరగొండ తిరుపతి,ఉపదెక్షులు తడూరి రామకృష్ణ,అనుకారిసాయికృష్ణ,యువమోర్చా అధ్యక్షులు గంగు సంపత్, కార్యదర్శిలు కోటగిరి ప్రశాంత్,అర్ధవెల్లి శ్రీనివాస్,కోశాధికారి దండే మహేష్,మహిళా మోర్చా అదేక్షురాలు పెంచికల రమాదేవి మరియు సంతోష్ గుప్తా,తడూరి శివకృష్ణ ,ఎగుర్ల అంజయ్య పాల్గొన్నారు.

## అంజన్నకు భద్రాద్రి రాములోరి పట్టు వస్త్రాలు



మల్యాల/ ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి, ఈ సందర్భంగా శ్రీ స్వామివారి సన్నిధిలో స్వస్తి వచనము, రక్షాబంధనము, రుత్విక్ వరనం ,అరునీ మదనము ,దేవతారాధన, దేవతాహ్వానము, యాగశాల ప్రవేశము, అగ్ని ప్రతిష్ట హవనము, శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలను సహస్రనామార్చన, పారాయణములను తదితర వైదిక కార్యక్రమాలను ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కాగా,స్వామి వారి జయంతి వేడుకల సందర్భంగా భద్రాచలం శ్రీ రామ చంద్ర స్వామి ఆలయం తరఫున భద్రాచలం ఆలయ ఈవో దామోదర్ పట్టు వస్త్రాలను తీసుకురాగా, అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పట్టు వస్త్రాలను ఆలయం కు తీసుకురాగా ఆలయ అధికారులు అర్చకులు భక్తులు డప్పు చప్పుళ్ళు మంగళ వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికి అనంతరం వేద మంత్రోచ్ఛరణల మధ్య శోభాయాత్ర నిర్వహించి శేష వస్త్రాలను ఆలయ ఈవో అంజనారెడ్డి, స్థానాచార్యులు కపిందర్ లు స్వీకరించారు, ఈ సందర్భంగా జరిగిన భారీ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు పెద్ద ఎత్తున జైశ్రీరామ్,,, జై హనుమాన్ నినాదాలతో మార్మోగించారు, అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, భద్రాచలం ఆలయ ఈవో దామోదర్ లు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం లడ్డు ప్రసాదం అందించి సత్కరించారు, జయంతి పురస్కరించుకొని చేపట్టిన సాంస్క ృతిక కార్యక్రమాల తో పాటు దీక్ష పళ్ళ రాకతో కొండగట్టు ఆలయ పరిసరాల న్నీ ఆధ్యాత్మిక శోభతో కలకలలాడాయి, మూడు రోజులపాటు ఆలయంలో గల యాగశాలలో అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలతో పాటు త్రయాన్హిక హోమాలు ప్రత్యేక పూజలు వివిధ సాంస్క ృతిక కార్యక్రమాలు చేపడుతున్నారు, ఇదిలా ఉండగా, జయంతి సందర్భంగా మొదటి రోజు ఆలయంలో శ్రీ స్వామి వారాలకు విశేష ప్రత్యేక పూజలతో ప్రారంభం కాగా, భక్తులు నెమ్మదిగా కొండపైకి తరలివస్తున్నారు, స్వామి వారి జయంతి మంగళవారం రోజు ఉన్న సోమవారం నుండి భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు, అయితే ఆలయంలో భక్తులకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు కానందున భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు, అధికారులు నెమ్మదిగా పనులు చేపట్టడం వల్లనే ఈ దుస్థితి ఏర్పడదని పలువురు వాపోయారు,

## బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలి

రామడుగు, ప్రభాతవార్త :



కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ వెంటనే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసాన్నారెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఒక మైనర్ 17 సంవత్సరముల బాలికతో మంత్రి కొడుకు బండి భగీరథ్ అసభ్యకరంగా ప్రవర్తిచడం సిగ్గుచేటు అన్నారు. బాలికను మోసం ఇలాంటి వాళ్లను ఊరికనే వదిలేయకూడదని, బాలికలు అంటే అంత చిన్న చూపా.. అని ప్రశ్నించారు. ఒక ఉన్నతమైన పదవిలో ఉండి కొడుక్కి ఇలాంటి బుద్ధులు నేర్పించడం సరైనది కాదన్నారు. దీనిపై స్పందిస్తూ ఎంపీ పదవికి, మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలన్నారు. మైనర్ బాలికకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మోడీ సభకు భారీగా తరలిన బిజెపి కార్యకర్తలు

చొప్పదండి,ప్రభాతవార్త:



భారత ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభ హైదరాబాదులోని మరేడు గ్రౌండ్లో ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు జరగనున్నందున చొప్పదండి మండలం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లారు. మోడీ నాయకత్వంలో అభివృద్ధి భారత్, బలమైన నాయకత్వం, వికసిత భారత్ నినాదాలతో దేశం సగర్వంగా ముందుకు వెళుతుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, మండల బిజెపి అధ్యక్షులు మొగిలి మహేష్ లు పేర్కొన్నారు. చొప్పదండి నుండి వివిధ గ్రామాల నుండి వాహనాలలో తరలివచ్చి చొప్పదండి రాష్ట్ర రహదారి పై జెండాను ఊపి బిజెపి నేతలు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

## రైస్ మిల్లులు రైతులను ఇబ్బందులు పెడితే వారందరిపై కేసులు పెడతాం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



నిన్నటి నుంచి జిల్లా వ్యాప్తంగా మూడు జిల్లాల జిల్లా కలెక్టర్లతో మాట్లాడటం జరిగింది, చాలాచోట్ల కొన్నిచోట్ల 43 కిలోలు అనుమతి ఇవ్వటం జరుగుతుందని దుష్ప్రచారం చేయటం జరుగుతుంది కానీ ఎక్కడ కూడా 43 కిలోలకు అనుమతి లేదని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. కొంతమంది రైతులు 43 కిలోలంటూ నా దృష్టికి తీసుకువచ్చారు కానీ ఎక్కడ కూడా 43 కిలోలకు అనుమతి లేదు రైతులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు అన్యాయం జరిగే పరిస్థితి లేదు, నేను కూడా రేపటినుండి ప్రతి రైస్ మిల్లును విసిట్ చేయడం జరుగుతుంది. ఎవరైనా రైస్ మిల్లులు రైతులను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే వారిపై కేసులు పెట్టడం జరుగుతుంది, అవసరమైతే పీడి యాక్ట్ పెట్టడానికి కూడా వెనుకాడబోమని సత్యం హెచ్చరించారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం, రైతుల సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తుంది తప్ప, రైతు వ్యతిరేక విధానాలను అవలంబించమని సత్యం పేర్కొన్నారు. అలాగే పలు కొనుగోలు కేంద్రాలలో గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడా కొనడం జరుగుతుందని, ఇప్పటికే కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, రైతులు అధైర్య పడవద్దని తప్పకుండా వారి ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జిపిఎస్ ట్రాకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడంతో ధాన్యం కొనుగోళ్లలో కొంతవరకు జాప్యం జరుగుతుందని, కానీ ఈ విధానం వల్ల రైతుకు ఎలాంటి నష్టం జరగకుండా లాభం జరుగుతుందన్నారు. కోతలు, కాటింగులు లేకుండా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కొనుగోళ్లు చేపట్టడం జరుగుతుందని సత్యం పేర్కొన్నారు.

# చొప్పదండి వార్త



## తెలంగాణ ఉద్యమ కాలంలో కూడా ఇలాంటి దాడులు లేవు

చొప్పదండి,ప్రభాతవార్త:



అంత పెద్ద తెలంగాణ ఉద్యమంలో కూడా ఇలాంటి పైశాచిక దాడులను చూడలేదని, కానీ బిజెపి నేతలు గుండాలల వ్యవహరించి ఏకంగా ఒక మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఇంటిపై దాడి చేయడం పైసాచికమైనని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం రవీందర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేదా అనే ధ్యాస లేకుండా ఒక కేంద్రమంత్రి హోదాలో ఉండి వారి అనుచరుల చేత ఇలాంటి దాడులు చేయించడం ప్రజాస్వామ్యానికే మచ్చ తెచ్చే పరిణామమని, ప్రజలకు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన కేంద్ర మంత్రి అనుచరులే ఇలా విధ్వంసాలకు పాల్పడుతుంటే, ఇక ప్రజల ప్రాణాలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ముఖ్య నేతలు కే టి ఆర్, హరీష్ రావు లపై బిజెపి, కాంగ్రెస్ నేతలు వారి నోటికి వచ్చిన విధంగా బూతులు తిట్టుతూ, నానా హంగామా చేస్తూ వారికి ఇష్టం వచ్చిన రీతిలో ప్రసంగాలు ఇస్తూ ముఖ్య నేతలపై బండ బూతులు తిడుతుంటే బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు చూస్తూ ఊరుకుండే ప్రసక్తే లేదని, ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే అదే స్థాయిలో తాము సమాధానం చెప్పాల్సి ఉంటుందని రవీందర్ రెడ్డి హెచ్చరించారు. ప్రజా క్షేత్రంలో దాడులు చేసిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకొని, చట్టాన్ని కాపాడాలని రవీందర్ రెడ్డి కోరారు.

## నిరుపేద అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

చొప్పదండి,ప్రభాతవార్త:



మునిసిపాలిటీ చొప్పదండి పట్టణంలోని ఆరవ వార్డు పరిధిలో నివాసం ఉంటున్న నిరుపేద కడ మంచి రమేష్ అనే యువకుడు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు రామకృష్ణ సేవా సమితిని సంప్రదించగా ఆదివారం రామకృష్ణ సేవా సమితి చొప్పదండి ద్వారా నిర్వహిస్తున్నటువంటి నిరుపేదల అంత్యక్రియల ఆర్థిక సహాయం లో భాగంగా రామకృష్ణ సేవా సమితి దాత తాటిపల్లి అజిత్ చంద్ర స్పందించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కొక్కుల కనకన్న, సభ్యులు పడకంటి కృష్ణ, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కాగ్ని చాంప్ స్కాలర్షిప్ లో రాష్ట్రంలో ప్రథమ ర్యాంకు

చొప్పదండి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని రేవెల్లి గ్రామానికి చెందిన మావురం యువన అగ్ని చాంప్ స్కాలర్షిప్ 2026 లో తెలంగాణ రాష్ట్ర స్థాయి లో ప్రథమ ర్యాంకును సాధించింది. మే 9న హైదరాబాదులో నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన కాగ్ని చాంప్ స్కాలర్షిప్ కై రాష్ట్రవ్యాప్తంగా 1,12,733 మంది విద్యార్థులు పాల్గొని పోటీ పడగా అందులో యువన మొదటి స్థానం దక్కించుకుంది. ఒక సంవత్సరానికి ఒక లక్ష రూపాయల చొప్పున 12వ తరగతి వరకు 100 శాతం ట్యూషన్ ఫీజు రియంబర్స్మెంట్ గా యువ నాకు అందం ఉన్నాయి. ఈ పురస్కారాన్ని హైదరాబాదులోని టీ హబ్ వేదికగా జరిగిన కార్యక్రమంలో లోక్ సత్తా వ్యవస్థాపకులు జయప్రకాష్ నారాయణ, కాగ్నిటివ్ స్కోర్ సీఈవో చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని యువనా అందుకుంది. ఒకే పరీక్ష ద్వారా 8వ తరగతి నుండి ఇంటర్ వరకు నిరంతర ఆర్థిక సహాయం అందించే ఈ స్కాలర్షిప్ సాధించి, యువనా అనేకమంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ అద్భుత ప్రతిభను కనబరిచిన యువనా ను పలువురు ప్రముఖులు అభినందించారు.

# నత్త నడకన ధాన్యం సేకరణ

## -అకాల వర్షానికి తడిచిన ధాన్యం
## -కొనుగోలు వేగవంతం చేయాలని రైతులు, బీఆర్ఎస్ నాయకుల ధర్నా

రుద్రంగి ప్రభాత వార్త :





రుద్రంగి మండలంలో ధాన్యం సేకరణ నత్తనడకన సాగుతోంది. నెల రోజులకు పైగా కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడ చూసిన ధాన్యం కుప్పలు దర్శనమిస్తున్నాయి. కొనుగోలు చేసిన ధాన్యం తరలించేందుకు లారీలు సక్రమంగా రావడం లేదు. నాలుగు రోజులకు రెండు లారీలు వస్తే ధాన్యం సేకరణ ఏపుడు పూర్తవుతుందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ధాన్యం, కాంట పెట్టిన సంచులు తడిసి రైతులకు తల నొప్పిగా మారింది. వర్షంలో ధాన్యం కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడ్డారు. దీంతో ఆగ్రహం చెందిన రైతులు, బీఆర్ఎస్ నాయకులు ఆదివారం తడిచిన ధాన్యం బస్తాలతో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. గంట సేపు ట్రాఫిక్ అంతరం కలిగింది. సంఘటన స్థలానికి ఎంఆర్వో పుష్పలత చేరుకుని రైతులను సముదాయించగా నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు గాసిన వడ్లు జోకడం లేదంటు ఆగ్రహం రైతులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇక ముందు అలా జరుగదు, రోజు నాలుగు లారీలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

### నెల రోజుల నుండి పడిగాపులు కాస్తున్న

పిడుగు చిన్న రాజిరెడ్డి, రైతు, రుద్రంగి



నేను వడ్లు తీసుకవచ్చి నెల రోజులు దాటింది, మ్యాచర్ కు వచ్చి ఇరువై రెండు రోజులైతుంది, కొన్ని వడ్లు జోకింద్రు, కొన్ని జోకలేరు, నిన్నటి వర్షంలో వడ్లు కాపాడుకునేందుకు తిప్పలపడ్డాం రాత్రి 8.30 వరకు కల్లంలోనే ఉన్నాం, ధయచేసి ప్రభుత్వం స్పందించి వడ్లు కొనాలని కోరుతున్న

### వరదకు వడ్లు కొట్టుకపోతున్నయి

ఏస, మహిళా రైతు, రుద్రంగి



వర్షానికి వరద వచ్చి వడ్లు కొట్టుకపోతున్నయి, వడ్లు తెచ్చి ఇప్పటికి నెల పదిహేను రోజులైతుంది. ఇంకెపుడు వడ్లు కొంటరు, ప్రభుత్వానికి రైతుల బాధ కనపడతులేదా, లారీలు వచ్చేట్టు ప్రభుత్వం చూడాలే ఇంకా ఎన్ని రోజులు ఉంటయి కల్లాల్లో

# వేములవాడ వార్త

# వివాహ వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్

చందుర్తి-ప్రభాతవార్త:



చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందినపుల్కం మల్లేశం కుమారుడు రాజశేఖర్ తేజశ్రీ వివాహ వేడుకల్లో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి పాల్గొని నూతన వధూవరు లను ఆశీర్వదించారు, అలాగే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కూడా నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్, సర్పంచ్ చిలుక అంజిబాబు, సింగిల్ విండో డైరెక్టర్ పుల్కం లచ్చయ్య నాయకులు బాజాల రవీందర్ రెడ్డి, మల్లారెడ్డి, వట్టిమల్ల రవి, సంటి దాసు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణం దిశగా అభివృద్ధి చెందుతున్న వేములవాడ

## - మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ, ప్రభాతవార్త:



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణం దిశగా వేములవాడ అభివృద్ధి చెందుతున్నదని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ అన్నారు. ఆదివారం వేములవాడలోని గంగపుత్ర సంఘం సభ్యులు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంగ పుత్రులు తమ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న పలు దీర్ఘ కాలిక సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. పట్టణంలోని మత్స్య కారులు చేపలు అమ్ముకోవడానికి సరైన వసతులు లేవని, అందువల్ల అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్రత్యేక చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. పట్టణ ప్రజలకు, గంగపుత్రులకు ఎంతో కీలకమైన గంగమ్మ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి, నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వేములవాడ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ఎలాంటి పనులు జరగక ప్రజలు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో పట్టణం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. గంగ పుత్రులు ఎలాంటి అధైర్యానికి గురి కావద్దని, తమ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్, సిరిగిరి సంగీత శ్రీకాంత్, కో ఆప్షన్ మెంబర్ పీర్ మహమ్మద్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కూర పరశయ్య, గౌరవ అధ్యక్షులు పంపరి దేవయ్య, సభ్యులు కూర లక్ష్మణ్, పంపరి గోపాల్, దివిటి గణేష్, కూర జంపయ్యలతోపాటు గంగ పుత్ర సంఘం సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శ

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన న్యాల కంటి శంకర్ ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ గ్రామ సర్పంచ్ మస్నూరి కాశీరాంలు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ధైర్యంగా ఉండాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో కొనరావుపేట సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి నాయకులు మధుకర్ రెడ్డి.పుల్కం మల్లేశం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయానికి భక్తుల విరాళాలు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి, విస్తరణ



కోసం భక్తులు విరాళాలు సమర్పిస్తున్నారు. హైదరాబాద్ కవాడిగూడకు చెందిన శ్రీ గోరింకల సుగుణ రూ.1,00,011 విరాళంగా అందించారు. అదేవిధంగా ముకరంపుకు చెందిన శ్రీ రాముల సత్తమ్మ రూ.1,01,116 విరాళంగా సమర్పించారు. భక్తులు అందజేసిన ఈ విరాళాలను దేవస్థానం ఈవో రమాదేవి ఆలయంలో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధికి భక్తులు అందిస్తున్న సహకారం పట్ల అభినందనలు తెలిపారు.

# రామప్పలో ఆస్ట్రేలియా దేశస్తులు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయాన్ని ఆదివారం ఆస్ట్రేలియా దేశానికి చెందిన క్రెగ్ జేయిన్స్, ఆప్రిరన్ పార్టీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట టూరిస్ట్ పోలీసులు అరుణ్, శ్రీకాంత్, దేవాదాయ, పురావస్తు టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

# హైదరాబాద్‌కు తరలిన బిజెపి శ్రేణులు

వేములవాడ, ప్రభాతవార్త:



తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా వేల కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపనకు హైదరాబాద్‌కు ప్రధాని నరేంద్ర మోదీ వచ్చిన సందర్భంగా వేములవాడ నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆదివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో బిజెపి కాషాయ జెండా ఎగరడమే ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వంగల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, నాయకులు పిన్నింటి హనుమన్లు, వాస మల్లేశం, బిల్ల కృష్ణారి, రేగుల శ్రీకాంత్, మామిండ లక్ష్మీరాజ్యం, మహంకాళి శ్రీనివాస్, మనోజ్, యశ్వంత్, మెరుగు లక్ష్మణ్, బాల శేఖర్, మల్లెపు లక్ష్మణ్ తదితరులున్నారు.

# సృష్టిలో వెలకట్టలేనిది అమ్మ ప్రేమ

మంథని ప్రెస్ క్లబ్‌లో ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు

మంథని ప్రభాతవార్త:

సృష్టిలో వెలకట్టలేనిది అమ్మ ప్రేమ, అమ్మంటే ఒక దైవం, అమ్మంటే ఒక ధైర్యం. అమ్మ తోడుంటే ప్రపంచం మొత్తం తోడు ఉన్నట్టే. ఈ ప్రపంచంలో మనకంటూ ప్రత్యేక గుర్తింపు లభించింది అంటే కారణం అమ్మ ప్రేమ. ఆదివారం మాతృ దినోత్సవ సందర్భంగా మంథని పట్టణం ప్రెస్ క్లబ్ లో అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగానికి, ప్రేమకు నిదర్శనం మాతృ ప్రేమ. జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన మాతృ ప్రేమను మర్చిపోవద్దని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యురాలు అంకరి పద్మజా కుమార్, శ్రీ మహాలక్ష్మి



దేవాలయ మాజీ డైరెక్టర్ పోతరాజు వెంకటలక్ష్మి సమ్మయ్య, అంగన్వాడీ టీచర్ కోమురోజు కరుణ శ్రీ మారుతి, మహిళ నాయకురాలు కోమురోజు రమ్య చంద్రమోహన్, మహిళా పారిశ్రామికవేత్త అంకరి మానస ప్రకాష్, యువ మహిళ నాయకురాలు లక్కాకుల ప్రవళిక నాగరాజు, బర్ల శిరీష సంపత్, రావుల నిర్మల తిరుమల్, జాను, మిల్కీ తో పాటు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# టెన్నిస్ క్రీడాకారులకు రూ.1.50 లక్షల విలువైన క్రీడా పరికరాల విరాళం

విరాళం అందించిన మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనాథ్

మంథని ప్రభాతవార్త:



మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలోని లాన్ టెన్నిస్ కోర్టులో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనాథ్ వారి తనయులు దుద్దిళ్ల హర్ష శ్రీపాదరావు దుద్దిళ్ల శ్రీపాదరావు కలిసి రూ.1.50 లక్షల విలువైన టెన్నిస్ రాకెట్లు, టెన్నిస్ బాల్స్ ఇతర క్రీడా పరికరాలను అందజేశారు. శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులకు వారు అందించారు. జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన ఈ సింథటిక్ లాన్ టెన్నిస్ కోర్టు మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేయబడింది. అదే కోర్టులో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు వారి కుటుంబ సభ్యులు క్రీడా పరికరాలను అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీనాథ్ మాట్లాడుతూ క్రీడాకారులకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. తాను స్వయంగా టెన్నిస్ క్రీడాకారుడినని, టెన్నిస్ ఆటపై ప్రత్యేక అభిరుచి ఉందని తెలిపారు. మంథనిలో ఇలాంటి అత్యాధునిక టెన్నిస్ కోర్టు ఏర్పాటు కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. దుద్దిళ్ల ఆర్య శ్రీపాదరావు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే యువత ఫిట్‌నెస్ మరియు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక వికాసం పెంపొందుతుందని, చెడు అలవాట్లకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. తమ అమ్మమ్మ సత్యభామ జ్ఞాపకార్థంగా మంథని క్రీడాకారులకు ఈ క్రీడా పరికరాలను అందించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, కౌన్సిలర్ మార్కాక నిహారిక, పిడి కొమురోజు శ్రీనివాస్, న్యాయవాది రమణ కుమార్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# 11 నుంచి 17 వరకు పాఠశాలల్లో విద్యా వారోత్సవాలు

-ఎంఈవో లక్ష్మి

మంథని ప్రభాతవార్త:



పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు మంథని మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఈనెల 11 నుంచి 17 వరకు "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కింద విద్యా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి దాసరి లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎగ్లాస్పూర్ ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నారు. ఈ క్యాంప్ ప్రతిరోజూ ఉదయం 8 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగనుండగా, విద్యార్థులకు అల్పాహారం కూడా అందించనున్నారు. విద్యతో పాటు సృజనాత్మక కార్యక్రమాలు, ఆటలు, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. 11వ తేదీన ఫౌండేషన్ డే, సమ్మర్ క్యాంపులు నిర్వహించనున్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాలు, మొక్కల నాటకం చేపట్టనున్నారు. పెండింగ్ అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. 12వ తేదీన ఎస్ఎస్‌సీ రెమిడియల్ క్యాంపులు నిర్వహించనున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించనున్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక పాఠ్య ప్రణాళికలు సిద్ధం చేసి హాజరు పర్యవేక్షి ంచనున్నారు. 13వ తేదీన సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులతో నియోజకవర్గ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, విద్యార్థుల నమోదు, గ్రామస్థుల భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చించనున్నారు. 14వ తేదీన "ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట" కార్యక్రమంతో పాటు మెగా పీటీఎం నిర్వహించనున్నారు. ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, అభ్యాస ఫలితాలపై చర్చించనున్నారు. 15వ తేదీన లైబ్రరీ డే సందర్భంగా పఠన కార్యక్రమాలు, కథల పోటీలు, పుస్తక ప్రదర్శనలు, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. విద్యార్థుల్లో పఠన అలవాట్లు పెంపొందించేందుకు చర్యలు తీసుకోనున్నారు. 16వ తేదీన కళలు, హస్తకళలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. చిత్రలేఖనం, పాటలు, నృత్యాలు, హస్తకళల ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు. 17వ తేదీన జిల్లా స్థాయిలో "విద్య విజయోత్సవం" కార్యక్రమం నిర్వహించనున్నారు. ఎస్ఎస్‌సీ పరీక్షల్లో 540కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించనున్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించనున్నారు. ప్రతి పాఠశాల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి రోజువారీ కార్యక్రమాల ఫోటోలు, హాజరు వివరాలు, నివేదికలను ఎంఆర్సీ మంథని కి సమర్పించాలని మండల విద్యాశాఖ అధికారి దాసరి లక్ష్మి సూచించారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన కుడిది శ్రీనివాస్, దండే లక్ష్మీ లు ఇటీవల మృతిచెందగావారి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదివారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాంభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు శంకేసి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు, జాపతి శేఖర్, బొంకురి పోచం, అసం తిరుపతి, రేండ్ల కుమార్, తదితరులున్నారు.



మంథని వార్త



# కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ జన్మదిన వేడుకల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండల కేంద్రంలోని సెంటనరీకాలనీ కి చెందిన కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం జన్మదినం సందర్భంగా ఆదివారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరై వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాటం సత్యం ఆయురారోగ్యాలతో, ఆనంద సంతోషాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మన స్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి బుద్దార్తి బుచ్చన్న పటేల్, డిసిసి ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య పటేల్, కమాన్పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్, యువజన నాయకులు సంతోష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గణనలో కుల వివరాల కాలం పెట్టాలి

బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్

రామగిరి ప్రభాతవార్త:



ప్రారంభమైన కులగణనలలో కుల వివరాల కాలం పెట్టాలని పెద్దపెల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ డిమాండ్ చేశారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న జనగణలో భాగంగా కులగననే కాలం లేకపోవడం చాలా బాధాకరమని వెంటనే కులగనన కాలం పొందుపరచాలని పెద్దపెల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ డిమాండ్ చేశారు. దేశ ప్రధాని ఆధ్వర్యంలో జరుగుతున్న జనగణన బీసీ ప్రధాని అయి ఉండి కులగలను కాలం పెట్టకా పోవడంపై చాలా బాధాకరం వెంటనే కులగనా కాలం పెట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఇప్పటికే కేంద్రంలో బీసీ కేంద్రమంత్రి శాఖ లేకపోవడం అలాగే బీసీలకు కేంద్ర బడ్జెట్ లో సరైన బడ్జెట్ కేటాయించకపోవడం బీసీలపై చిన్న చూస్తున్న ప్రభుత్వం మరో మారు బీసీలను అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని జనగణన చేస్తున్న సందర్భంలో కులగలన కాలం పెట్టాలని అన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన కొండల జనార్దన్ ఇటీవల మృతి చెందగా ఆదివారం దశదిన కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతిని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్దార్తి బుచ్చన్న పటేల్, మాజీ ఎంపీపీ, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య పటేల్ ,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, ఒర్రె సది, యువజన కాంగ్రెస్ నాయకులు సంతోష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడుల బలోపేతమే లక్ష్యం

**ముత్తారం మండల విద్యాధికారి**

**వారమంతా పాఠశాలల్లో పండుగ వాతావరణం**

**ముత్తారం, ప్రభాతవార్త:**

ప్రభుత్వ బడుల బలోపేతమే లక్ష్యంగా విద్యా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ముత్తారం మండల విద్యాధికారి పేర్కొన్నారు. సోమవారం నుండి ఈ నెల 17 వరకు మండలంలోని అన్ని పాఠశాలల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద విద్యా వారోత్సవాల ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. 11న పునాది దినోత్సవం, మొక్కలు నాటడం, 12న పదవ తరగతి విద్యార్థులకు రెమెడియల్ కోచింగ్ క్యాంపులు ప్రారంభిస్తామని వివరించారు. 13న నియోజకవర్గ స్థాయిలో సర్పంచ్‌లతో పాఠశాల మౌలిక సదుపాయాలపై చర్చలు ఉంటాయని, 14న బడి బాట, మెగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి అభ్యసన సామర్థ్యాలపై చర్చిస్తామని వెల్లడించారు. 15న గ్రంథాలయ దినోత్సవం ద్వారా పఠన పోటీలు, 16న చిత్రలేఖనం, సాంస్కృతిక పోటీలు నిర్వహించి విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీస్తామన్నారు. 17న జిల్లా స్థాయిలో 540 మార్కులు దాటిన విద్యార్థులను ఘనంగా సత్కరించనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమన్వయంతో ఈ వారోత్సవాలను గ్రాండ్ సక్సెస్ చేయాలని కోరారు. ప్రతి పాఠశాల నుండి ఫోటోలు, హాజరు వివరాలు తప్పనిసరిగా ముత్తారం ఎం.ఆర్.సికి పంపాలని స్పష్టం చేశారు.

# కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం గంగమ్మతల్లి

**-విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం**

**-నేటి నుండి ఉత్సవాలు ప్రారంభం**

**చిన్నగూడూరు,మే10,ప్రభాతవార్త:**

చిన్నగూడూరు మండలకేంద్రంలోని ఆకేరు వాగు ఒడ్డున వెలసిన మహిమాన్విత దివ్య శక్తి గంగమ్మ తల్లి అందరిని చల్లగా చూసే తల్లి గంగమ్మ ఎన్నో సంవత్సరాల క్రితం ఆకేరు వాగు ఏటిలో వెలసిన నాటి నుండి నేటి వరకు పూజలు అందుకుంది. గత రెండు సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు ఆలయం కొట్టుకపోయి శిథిలావస్థకు చేరింది.

**-గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం:**

ఆకేరు వాగుకు వచ్చిన భారీ వరదల వలన ఆలయం ద్వంసం అయి ఆ తల్లి విగ్రహం శిథిలావస్థకు చేరింది. దీంతో మరల గంగమ్మ తల్లిని పున:ప్రతిష్ట కోసం ఆలయ కమిటీ యాదవ సంఘం ఆలయ పునర్నిర్మాణానికి ముందుకు వచ్చారు. ఆలయ నిర్మాణం కోసం గ్రామస్థుల, దాతల నుండి విరాళాలు సేకరించి ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. నేడు శ్రీగంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా సోమవారం గణపతి పూజ అంకురార్పణ కార్యక్రమం, మంగళవారం తల్లికి జలాభిషేకం, బుధవారం తల్లి విగ్రహ ప్రతిష్టాపన, గురువారం రోజున తల్లికి బోనాలు చెల్లింపు కార్యక్రమాలతో ఉత్సవాలు జరుగనున్నాయి.

**-ఊయల కడితే పండంటి సంతానం:**

సంతానం కోసం భక్తులు మొక్కుకొని గంగమ్మ తల్లి ఆలయంలో ఊయలతో ముడుపు కడితే కొరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ఆ తల్లి దీవిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అదేవిధంగా తొలకరి వర్షాల సమయంలో రైతులు ఆ తల్లిని మొక్కి వ్యవసాయ పనులు ప్రారంభించడం ద్వారా పాడిపంటలు సంమృద్ధిగా ఉండి పంట దిగుబడి బాగా వస్తుందని రైతుల నమ్మకం.

## బాధిత కుటుంబానికి ఆటో యూనియన్ సభ్యుల సహాయం

**ఖానాపురం, మే 10, ప్రభాతవార్త**

న్యూ గణేష్ ఆటో యూనియన్ సభ్యుడు పార్ష సతీష్ అమ్మ దశ దిన కర్మకు యూనియన్ సభ్యులు కలిసి పరామర్శించారు. అనంతరం యూనియన్ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో యూనియన్ అధ్యక్షులు రంగు కుమార్, ఉపాధ్యక్షులు మడత బిక్షపతి, కార్యదర్శి కందిగ రాంబాబు, కమిటీ సభ్యులు అజీజ్ పాషా, మాజీ అధ్యక్షుడు మాయల ఏకాంబరం, వాయిస్ వెంకటేష్, ఇబ్రహీం, ఏకాంబరం, ప్రభాకర్, అనిల్, తోటి సభ్యులు పాల్గొన్నారు.

## నూతన పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

**జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి లత**

**ధర్మపురి,ప్రభాతవార్త:**

రైతులు నూతన పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి లత అన్నారు. ధర్మపురి మండలం,దోనూరు గ్రామంలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను ఆదివారం ఆమె సందర్శించారు.గ్రామంలోని ఇరువురు రైతుల తోటలను సందర్శించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె పలువురు రైతులతో మాట్లాడుతూ నూతన పంటల సాగుకు ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తుందని వివరించారు.ఆయిల్ పామ్ గెలలను పరిశీలించిన అనంతరం ఎరువుల వాడకం,గెలల కోతకు సంబంధించిన సమయం, పంట సాగు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఏదైనా సమాచారం కోసం తమ శాఖకు సంబంధించి అధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆమె వెంట ఉద్యాన శాఖ సిబ్బంది ఉన్నారు.



## మక్కల కొనుగోళ్లలో చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

**నర్సంపేట, మే 10, ప్రభాతవార్త**

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్నలను మద్దతు ధరతో కొనుగోలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. చిత్తశుద్ధి ఉంటే తక్షణమే బేసరత్తుగా రైతుల మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాలలో తడిసిన మొక్కజొన్నలను సైతం ప్రభుత్వమే బాధ్యత వహించి కొనాలని కోరారు. ఆదివారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి మొక్కజొన్న రైతుల ఇబ్బందులను కొనుగోళ్ల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జిల్లాలో ఒక లక్ష 7వేల ఎకరాలలో మొక్కజొన్నలు పండించారని సుమారు మూడు లక్షల 25 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని ప్రభుత్వ యంత్రాంగానికి అంచనా ఉన్న అందుకు సరిపడా కొనుగోలు కేంద్రాలను యంత్రాంగాన్ని గోదాములను సిద్ధం చేయడంలో వైఫల్యం చెందిందన్నారు. కావాలనే రైతుల మొక్కజొన్నలను మద్దతు ధరతో కొనుగోలు చేయడంలో జాప్యం చేస్తూ పరోక్షంగా ప్రైవేటు వ్యాపారులకు దళారులకు వత్తాసు పలికి రైతులకు మద్దతు ధర రాకుండా చేస్తుందని, నెలరోజులపైగా కొనుగోలు కేంద్రాల్లో రైతులు మక్కజొన్నలను కుప్పలు పోసి బస్తాలు నింపి కుటుంబానికి దూరంగా మార్కెట్లోనే రోజుల తరబడి గడుపుతూ నరకయాతన అనుభవిస్తున్న ప్రభుత్వానికి కనీస చలనం లేకపోవడం ఆందోళనకరమన్నారు. దీనికి తోడు అకాల వర్షాలు రైతులను మరింత భయాందోళనకు గురిచేస్తున్నాయని ఇప్పటికే కొన్నిచోట్ల అకాల వర్షాలకు రైతుల మొక్కజొన్నలు తడిసాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకని ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా మొక్కజొన్న రైతులను ఆదుకోవడానికి తక్షణమే రైతుల మొక్కజొన్నలను కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని లేకపోతే రైతులకు జరిగే నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.



ధర్మపురి వార్త

## ఆడంబరాల కోసం అప్పులు చేస్తున్న యువతకు అద్దం పట్టే జానపద గేయం

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



నేటి సమాజంలో ఆడంబరాల కోసం అప్పులు చేసి ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత జీవితాలను ప్రతిబింబించే విధంగా రూపొందించిన జానపద గేయం చిత్రీకరణ గొల్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఆదివారం పూర్తైంది.మండలానికి చెందిన కవి, గాయకుడు గోవిందుల జలపతి రచించి ఆలపించిన ఈ జానపద గేయం సమాజానికి చైతన్యం కలిగించే సందేశాత్మకంగా రూపొందించబడింది. ఈ సందర్భంగా జలపతి మాట్లాడుతూ, నేటి యువత ఒకరిని చూసి ఒకరు పోటీగా అప్పులు చేసి ఆడంబరాలకు అలవాటు పడుతున్నారని, దాని వల్ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితులను ప్రజలకు అర్థమయ్యేలా జానపద రూపంలో ఈ పాటను రచించి చిత్రీకరించినట్లు తెలిపారు.గ్రామీణ జీవన విధానం, సామాజిక పరిస్థితులను ప్రతిబింబించేలా రూపొందించిన ఈ పాటకు గ్రామస్తుల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు పేర్కొన్నారు. చిత్రీకరణ కార్యక్రమంలో నటీనటులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నృసింహాలయంలో భక్తుల కిటకిట

**ధర్మపురి,ప్రభాతవార్త:**



వైశాఖమాసం,బహుళపక్షం పర్వదినాన్ని పురస్కరించుకొని ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకోవడంతో దేవాలప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంతో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు.భక్తులు అధిక సంఖ్యలో రావడంతో క్యూలైన్ ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు.

## ఈజీఎస్ పనులు సద్వినియోగం చేసుకోవాలి

**బచ్చన్నపేట, మే 10 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకం (ఈజీఎస్) పనులను గ్రామప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ఆరె రవికుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ ఇంటింటికి తిరిగి అవగాహన కల్పిస్తున్నారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనుల్లో ఎక్కువమంది కూలీలు పాల్గొని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని వారు కోరారు. పనికోరిన ప్రతీకుటుంబానికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు జాబ్ కార్డుల ప్రాధాన్యత, పనిదినాల వివరాలు, కూలీలకు అందే సౌకర్యాలపై వివరించి అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ ఆరె రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ భవిష్యత్తుకు మోదీ సభ దిశానిర్దేశం

-ప్రధాని మోదీ నాయకత్వం దేశాన్ని అగ్రపథంలో నడిపిస్తోంది

-బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి

-రామగుండం రైల్వే స్టేషన్ నుంచి భారీగా తరలిన కార్యకర్తలు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

తెలంగాణ భవిష్యత్తుకు మోదీ సభ దిశానిర్దేశం చేస్తుంది అని బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం రామగుండం రైల్వే స్టేషన్ పరిసరాలు బీజేపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులతో కిక్కిరిసిపోయాయి. హైదరాబాద్‌లో జరుగుతున్న మోదీ బహిరంగ సభకు తరలి వెళ్లేందుకు పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ వద్ద కాషాయ జెండాలు రెపరెపలాడాయి, జై మోదీ, జై బీజేపీ నినాదాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా బీజేపీ నాయకురాలు మాట్లాడుతూ ప్రజలు రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారని, ఈ సభలో పాల్గొనడం ప్రతి ఒక్కరికీ గర్వకారణం అని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వం దేశాన్ని అగ్రపథంలో నడిపిస్తోందని, తెలంగాణ అభివృద్ధి కోసం ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని బీజేపీ నాయకురాలు కొనియాడారు. ఈ సభలో పాల్గొనడం ద్వారా మనం ఆ మార్పుకు భాగస్వాములమవుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు. స్టేషన్ నుంచి బయలుదేరిన క్షణం నుంచే హైదరాబాదు సభ విజయవంతం అవుతుందనే నమ్మకం బలపడిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, సులవ లక్ష్మీనరసయ్య, తడగొండ నరసయ్య, మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, గుండబోయిన భూమయ్య, ఊరగొండ అవర్ల, మెరుగు నరేష్ గౌడ్, కోడూరి రమేష్, పాకాల నరసింహారెడ్డి, వీరబోయిన శ్రీనివాస్, జక్కుల పద్మ, తిరుమల, రమేష్, రాజకుమార్ చారి, పరకాల మురళి గౌడ్, గోపు రామన్న, శంకరన్న, బియ్యాల మహేందర్, మీస వికాస్, సిలారపు కళ్యాణ్, హనుమాన్ల వెంకటేష్, పోరండ్ల నాగరాజు, కొల్లూరి లక్ష్మణ్, అగ్గు అజయ్, మిడి వెళ్లి అంజి, తమన్నవేని మల్లేష్, అనిల్ నాయక్ బాదావత్, సాయి కృష్ణ, ధరణి మధు, బుంగ మహేష్ పాల్గొన్నారు.

# యువత వ్యసనాలకు దూరమై క్రీడల్లో రాణించాలి

## -ప్రభుత్వ విప్ విజయరమణ రావు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

యువత మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు దూరమై మైదానాల్లో క్రీడలు ఆడుతూ శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పిలుపునిచ్చారు. పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గత 25 రోజులుగా సాగుతున్న క్రికెట్ టోర్నమెంట్ శనివారంతో ముగిసింది. ఈ ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించిన ఎమ్మెల్యే, అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. టోర్నీలో ప్రథమ స్థానంలో నిలిచిన సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి జట్టుకు రూ. 50 వేల నగదు, ట్రోఫీని అందజేశారు. అలాగే రన్నరప్‌గా నిలిచిన పెద్దపల్లి 9వ వార్డు జట్టుకు రూ. 25 వేల నగదుతో పాటు ట్రోఫీని అందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు కూడా ప్రత్యేక బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని విజయానికి తొలిమెట్టుగా భావించి ముందుకు సాగాలని సూచించారు. యువతను క్రీడల వైపు మళ్లించేందుకు యూత్ కాంగ్రెస్ నాయకులు ఇటువంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, స్వయంగా క్రీడాకారుడైన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నారని గుర్తు చేశారు. భవిష్యత్తులో నియోజ కవర్గంలో క్రీడలను మ రింత ప్రోత్సహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంకూరి అవినాష్, అసెంబ్లీ అధ్యక్షులు ముత్యాల నరేష్, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు మరియు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను కాపాడిన ప్రభుత్వ విప్

- వాహనంలో ఆసుపత్రికి తరలింపు

- మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ప్రభుత్వ విప్, రామగుండం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాపాడారు. వేములవాడ రూరల్ మండలం పర్యటన ముగించుకొని పట్టణానికి తిరిగి వస్తుండగా చెక్కపల్లి రోడ్డులోని పెద్దమ్మ చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. వేములవాడ పట్టణం భగవంత రావు నగర్‌కు చెందిన ఊరడి భూమయ్య తన వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా, రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలయ్యాడు. అటుగా వెళ్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గమనించి, వెంటనే తన వాహనాన్ని ఆపి క్షతగాత్రుడిని పరామర్శించారు. వెంటనే ఆలస్యం చేయకుండా తన సొంత వాహనంలోనే బాధితున్ని ఆసుపత్రికి తరలించారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ప్రమాద సమయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చూపిన మానవత్వంపై స్థానికులు ప్రశంసించారు.



# శ్రీ చైతన్య స్కూల్‌పై అధికారుల దృష్టి

-ఆర్ఎఫ్‌సీఎల్ స్కూల్ యాజమాన్యంపై ఫిర్యాదులకు విచారణ ఆదేశాలు

-డీఈఓ ఆదేశాలతో రంగంలోకి ఎంఈఓ

-టీచర్ల వేధింపుల ఆరోపణలపై నివేదిక కోరిన విద్యాశాఖ

**...గోదావరిఖని ,ప్రభాతవార్త:**




రామగుండం ఆర్ఎఫ్‌సీఎల్ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై వచ్చిన ఫిర్యాదులు జిల్లా విద్యాశాఖను కదిలించాయి. టీచర్లపై ఒత్తిడులు, మానసిక వేధింపులు, నిరంకుశ వ్యవహారశైలిపై వచ్చిన ఆరోపణలను సీరియస్‌గా తీసుకున్న పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారులు విచారణకు ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) జి. శారద పేరుతో అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యంపై తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ !! ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీయూసీ) రామగుండం ప్రాంత కమిటీ చేసిన ఫిర్యాదును పరిశీలించిన డీఈఓ, ఘటనపై సమగ్ర విచారణ జరిపి వెంటనే నివేదిక సమర్పించాలని రామగుండం మండల విద్యాశాఖ అధికారికి (ఎంఈఓ) స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పాఠశాలలో టీచర్లపై తీవ్ర ఒత్తిడులు, బయోమెట్రిక్ హాజరు పేరుతో వేధింపులు, అడ్మిషన్ లక్ష్యాల కోసం మానసిక హింస, మహిళా ఉపాధ్యాయుల భద్రత పట్ల నిర్లక్ష్యం వంటి అంశాలను యూనియన్ ఫిర్యాదులో ప్రస్తావించినట్లు సమాచారం. ఈ ఆరోపణల నేపథ్యంలో విద్యాశాఖ అధికారుల జోక్యం ప్రాధాన్యత సంతరించుకుంది.ఇటీవల జరిగిన మహిళా టీచర్ మృతి ఘటన తర్వాత పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ప్రమాదానికి దారితీసిన పరిస్థితుల వెనుక యాజమాన్య ఒత్తిడులే కారణమంటూ కార్మిక, ప్రజాసంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారిక విచారణ ఆదేశాలు వెలువడటం చర్చనీయాంశమైంది.డీఈఓ ఉత్తర్వుల ప్రతిని జిల్లా కలెక్టర్‌కు కూడా పంపడం గమనార్హం. ఘటనపై పూర్తి వివరాలతో నివేదిక అందిన తర్వాత తదుపరి చర్యలు ఉండే అవకాశముందని విద్యాశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.ఇదిలా ఉండగా, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మృతి చెందిన టీచర్ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. టీచర్లపై ఒత్తిడులు, బెదిరింపులు కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాయి.

## ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డి.ఎస్.పి పురుషోత్తం రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల సబ్ డివిజన్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పురుషోత్తం రెడ్డి ఆదివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# విద్యతో పాటు వినయం ముఖ్యం

-విద్యార్థులకు బాల్యం నుండే సంస్కారాన్ని అందించాలి

-ఆర్ఎస్ఎస్ జిల్లా బౌద్ధిక్ ప్రముఖ కొంగరి సాయి





**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారాన్ని కూడా బాల్యం నుండే అలవాటు చేయాలని ఆర్ఎస్ఎస్ జిల్లా బౌద్ధిక్ ప్రముఖ కొంగరి సాయి కృష్ణ అన్నారు. సేవా భారతి, గీతా విద్యాలయం ఆధ్వర్యంలో ఈనెల ఒకటి నుండి పది రోజులపాటు నిర్వహించిన సంస్కార సాధన వర్గ ముగింపు సమావేశం ఆదివారం ఈత విద్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న సాయి కృష్ణ మాట్లాడుతూ నేటి సమాజంలో తమ పిల్లలకు మంచి ర్యాంకులు రావాలి అనే తల్లిదండ్రులు ఉన్నారే తప్ప తమ పిల్లలు సంస్కారవంతంగా ఉండాలని కోరుకునేవారు తక్కువయ్యారన్నారు. ప్రాచీన కాలం లో చదువు కంటే సంస్కారానికే అధిక ప్రాధాన్యత ఇచ్చేవారన్నారు. పిల్లలకు మంచి సంస్కారాలను నేర్పే మొదటి గురువు తల్లి అని అన్నారు. ఒకప్పుడు ఒడి, బడి, గుడి సంస్కార కేంద్రాలుగా ఉండేవని ఇప్పుడు పిల్లలకు సంస్కారాలు అందించే కేంద్రాలు లేవన్నారు. అందుకోసమే ఆర్ఎస్ఎస్, సేవా భారతి, సరస్వతి విద్యాపీఠం లాంటి సంస్థలు నేటితరం పిల్లల కోసం ప్రత్యేక శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పిల్లలకు తల్లిదండ్రులను,పెద్దలను గౌరవించడం సేవాభావాన్ని పెంపొందించడం, దేశభక్తిని, క్రమశిక్షణను అలవాటు చేయడం ఈ సంస్కార సాధన శిబిరం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాథుని శంకర్, నగర సంఘచాలక్ జిడిగే పురుషోత్తం పెడవెల్లి రాణి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వైద్య బాలమురళీకృష్ణ, మల్లేశం, గీతా విద్యాలయం ప్రధానోపాధ్యాయులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.